ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com





## సంజన లైఫ్ కేర్ ఫార్మసీ +

మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715


సంపుటి-1 | సంచిక - 22 | సోమవారం 20 అక్టోబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# ఏఐ కి చిరునామాగా మారుద్దాం



పెట్టుబడులే కాదు.. పాలసీ మేకింగ్‌పైనా చర్చ...
నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి విశాఖ సిఐఐ సదస్సు ఉపయోగపడాలి..
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుబాటులోకి భారత పరిశ్రమలశాఖ డైరెక్టర్..
దావోస్ తరహాలో పెట్టుబడిదారులు, పాలసీ మేకర్ల మధ్య చర్చజరగాలి..
నవంబర్ 14,15న భాగస్వామ్య సదస్సు.. సిఎం చంద్రబాబు సమీక్ష...

**అమరావతి, అక్టోబర్ 19 :**
ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో

మిగతా 2లో



# బువ్వ పెడుతున్న బెంగుళూరు





- సీమ ప్రజలకు కల్పతరువైన గ్రీన్‌సిటీ..
- ప్రైవేటు ఉద్యోగులకూ... కూలీల ఉపాధికీ నిలయం..
- వేల కుటుంబాల ఆకలి తీరుస్తున్న మహా నగరం...
- దశాబ్దాలుగా బెంగుళూరులోనే బ్రతుకుతెరువు..
- పండుగలకూ..పబ్బాలకూ చుట్టం చూపుగా సొంతూళ్లకు...

మా..బాబ్‌జాన్, బెంగుళూరు...

ఏదైనా కష్టం వచ్చిందా.. సొంతూళ్లో బ్రతుకుతెరువు భారమవుతోందా.. ఉపాధి అవకాశాలు లేవా.. సాగు చేసిన పంటలు నిండా ముంచేశాయా.. పద..బెంగుళూరుకెళ్లి ఏదో ఒక పని చేసుకుని బతుకునీడుద్దాం.. అనే ఓ భరోసా నిస్తోంది ఆ మహా నగరం. పెద్ద చదువులు చదువుకున్నవారి ఉద్యోగాలకే కాదు ఉపాధి కరువై కష్టాల్లో వున్న తెలుగోళ్లకు ఆ గ్రీన్ సిటీ అండగా నిలబడుతోంది. అంతో ఇంతో చదువుకున్న వారు ఏవైనా చిన్నచిన్న ఉద్యోగాలు, మహిళలు గార్మెంట్స్‌లో పనులు, తోపుడు బండ్లపై షోడాలు అమ్ముకునే వారు, కొబ్బరికాయలు అమ్ముకునేవారు, చిన్న చిన్న ఇడ్లీ కొట్లవాళ్లు, నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేసుకునే మహిళలు, ఇంటినిర్మాణ పనులు, పెద్ద, చిన్న అపార్ట్‌మెంట్స్ వద్ద సెక్యూరిటీ గార్డులు, పాలవాళ్లు, పూలమ్మేవాళ్లు, హెూటళ్లలో క్లీనర్లు, సర్వర్లు, బేకరీలు నిర్వహించుకునేవాళ్లు, అందులో పనిచేసేవాళ్లు, నగరం ప్రారంభం మొదలునుండీ చివరి వరకూ ప్రతి ఏరియాలో ఎవరో ఒకరు రాయలసీమ ప్రాంత వాసులు దర్శనమిస్తూనే వుంటారు.. ఏం ఇక్కడ వున్నారు.. ఏం చేస్తున్నారని వారిని ప్రశ్నిస్తే అందరి నోటా ఒకే మాట .. ఏముందన్నా మనూళ్లలో.. అదిచేస్తాం ఇదిచేస్తాం అని అబద్ధాలతో కాలం గడిపేసే నాయకులే గానీ ఉపాధి అవకాశాల కల్పనకు ఏ ఒక్కరూ శ్రద్ధ చూపరు.. సొంతూళ్లో బ్రతుకు భారమై బ్రతుకు తెరువుకు ఇక్కడికి వచ్చేశాం.. కష్టమో.. నష్టమో... ఇక్కడ ఉపాధి అవకాశాలుండటంతో గడచిపోతోందన్న సమాధానమే వస్తుంది..

వివరాలు 2లో


## దీపావళి శుభాకాంక్షలు




పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు..
తెలుగోడు దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా సోమవారం మా కార్యాలయానికి శెలవు.. కావున మంగళవారం పత్రిక వెలువడదు.. బుధవారం పునర్దర్శనం

ఇట్లు... యాజమాన్యం..


# ఒక డిఏతో పండుగనా

డిఏ పేరుతో మోసం..
నాలుగు డిఏలివ్వాలి..
ఫీజు రీఎంబర్స్‌మెంట్ లేదు..
ఆరోగ్య శ్రీ సేవలూ బంద్..
పెన్షనర్ల కార్పొరేషన్ ఏదీ..
వాలంటీర్లకూ మోసం..
రేషన్ వాహనాలూ రద్దు...
సచివాలయ ఉద్యోగులకూ మోసం చేసిన కూటమి..
కురసాల కన్నబాబు...




**కాకినాడ, అక్టోబర్ 19 :**
ఏపీ ప్రభుత్వ ఉద్యోగులను డీఏ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. ఉద్యోగులకు డీఏ పేరుతో ప్రచారం సాగిందని, అయితే చివరకు ఒక్క డీఏని ప్రకటించి పండుగ చేసుకోమంటున్నారని కురసాల మండిపడ్డారు.'ఉద్యోగులను కూడా చంద్రబాబు మోసం చేశారు. ఒక్క డిఏ ప్రకటించారు. దీంతో పండుగ

2లో

# ఏమప్పా శ్రీధర్.. నువ్వు తెలిసే మాట్లాడుతున్నావా...

చంద్రబాబు జూబ్లిహిల్స్‌లో నిద్రపోతున్నారంటావా...
రేయ్ నాయనా.. నోటి దురద వుంటే రాణించలేరు..
ఏమి ఖర్మరానాకు.. నువ్వు నాకు పాఠాలు చెప్తావా..
నీకు గురువుపై గౌరవం లేదేమో శిశ్యుడిపై ప్రేమ నాకుంది..
మనం విరోధులం కాదు.. ప్రత్యర్థులమంతే..
మాజీ ఎమ్మెల్యేపై ..మాజీ మంత్రి..




**పుట్టపర్తి, అక్టోబర్ 19 :**
ఏమప్పా శ్రీధర్.. నువ్వు తెలిసి మాట్లాడుతున్నావా..తెలీక మాట్లాడుతున్నావా..తెలిసీ తెలీక మాట్లాడుతున్నావా..అంటూ మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఉద్దేశించి ఆదివారం వీడియో సందేశమిచ్చారు. గత కొద్ది రోజుల క్రితం వైసీపీ శ్రేణులు నకిలీ మద్యంపై నిరసన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీడియా ముందు మాట్లాడుతూ నకిలీమద్యం,

2లో

# రాజధానిలో తీవ్ర కాలుష్యం

దీపావళి వేళ ఢిల్లీలో వాయు కాలుష్యం..
భారీగా పడిపోయిన వాయు నాణ్యత..
వికాస్‌పురి, అక్షరధామ్‌లలో అధ్వాన్నం..
ఇళ్లు వదిలి బైటికి రాని రాజధాని ప్రజానికం..




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 19 :**
దీపావళి వేళ.. ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతుంది. హస్తినలో ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. దేశ రాజధానిలో రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యంతో వాయు నాణ్యత భారీగా పడిపోయింది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. వికాస్‌పురి ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ 238, అక్షర్‌ధామ్ ప్రాంతంలో 426గా నమోదు

2లో

# పున్నమిఘాట్‌వద్ద దీపావళి వెలుగులు

పున్నమిఘాట్‌వద్ద దీపావళి వేడుకలకు హాజరైన సిఎం దంపతులు..
సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో వేడుకలు..
చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సిఎం



**విజయవాడ, అక్టోబర్ 19 :**
విజయవాడ పున్నమి ఘాట్ దగ్గర దీపావళి వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. 'సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ' ఆధ్వర్యంలో ఈ వేడుకలు

2లో

# పెట్టుబడులకు సహకరించండి

- కీలక పెట్టుబడులకు గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్
- స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో ఏపిని చేర్చండి..
- రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతుకై విజ్ఞప్తి..
- ఎనర్జీ, ఓడరేవులు, డిజటల్ రంగాల్లో మాప్రత్యేకతలు తెలపండి.
- పెట్టుబడులకు సిద్ధంగా వున్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తాం..
- ఆస్ట్రేలియా భాగస్వామ్యం, సహకారం కావాలి..
- ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్.. ఉమ్మడి నివేదికలిస్తాం..
- ఆస్ట్రేలియాన్ సీఈవో ఫోరం డైరెక్టర్స్‌తో మంత్రి నారా లోకేష్...



**సిడ్నీ, అక్టోబర్ 19 :**
ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు మా రాష్ట్ర ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్ లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను

మిగతా 2లో

# తెలంగాణలో హిడ్మా

## జల్లెడపడుతున్న భద్రతాదళాలు



2లో పూర్తి వివరాలు..

250మంది అనుచరులతో హిడ్మా తెలంగాణలోకి లొంగిపోయిన వాళ్లు విప్లవ ద్రోహులంటూ ప్రకటన

# బువ్వ పెడుతున్న బెంగుళూరు

ఇటుకలు మోసే రామక్క, మేస్త్రీ పనిచేసే ఓబులేసు, రోడ్లు ఊడ్చే సాలెమ్మ, సోడాలు అమ్మే రాములు, కొబ్బరిబొండాం అమ్మే హనుమంతు, బట్టలు కుట్టే షాహీదా, రాళ్లు కొట్టే నారాయణ, హెూటళ్లలో టీ అందించే బాషా, ఇలా ఒకరు కాదు, ఇద్దరు కాదు. బెంగుళూరు మహానగరంలో ప్రతి ప్రాంతంలో రాయలసీమ ప్రాంత ప్రజలు కనిపిస్తూనే వుంటారు. కొన్ని లక్షల మంది గ్రీన్ సిటీలో బతుకు బండిని లాగుతున్నారు.రోజంతా కష్టపడి కూలీనాలీ చేయగా వచ్చిన దాంతో కలోగంజో తాగి రూపాయిరూపాయి కూడబెట్టి సొంతూళ్లలో వున్న తల్లిదండ్రులకు, బిడ్డల చదువులకోసం పంపుతున్నారు. సొంతూళ్లలో సాగు చేసిన పంటల్లో దిగుబడులు లేక, మంచి దిగుబడులొచ్చినా కనీసం పెట్టుబడులకు కూడా ధరలు గిట్టుకోక చేసిన అప్పులు తీర్చేందుకు పదిమందికీ అన్నం పెట్టే రైతన్నలూ బెంగుళూరులో కూలీనాలీ చేసుకుంటూ గడుపుతున్నారు. ఇలా ఏదో ఒక కష్టం ఎదురై ఉన్న ఊళ్లలో బతికేందుకు ఉపాధిలేక బెంగుళూరుకు పది, పదిహేనేళ్ల క్రితం చేరుకున్న వారందరూ ఏదో ఒక పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొందరైతే సంపాదించిన డబ్బుతో సొంతూళ్లలో పొలాలు, ఇళ్ల స్థలాలు కొని మంచి ఇళ్లు కట్టుకున్న వారూ లేకపోలేదు. అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు తోపాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి బెంగుళూరుకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్న తెలుగువారు లక్షల మంది వున్నారు. బెంగుళూరు నగరం అంటే చాలావరకు సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు నిలయమని చెప్పుకుంటారు. అయితే సొంతూళ్లలో బతుకు భారమై జీవనం కష్టంగా మారిన చాలామందికి కల్పతరువులా నిలుస్తోంది గ్రీన్ సిటీ. చదువుకున్న వారు, చదువులేనివారు, కార్మికులు, కర్షకులు, చేతివృత్తుల వారు ఇలా ఎంతోమందికి బెంగుళూరు మహానగరం నీడనిస్తోంది. దశాబ్దాల క్రితం కష్టామూటలెత్తుకుని మహానగరం నీడన చేరిన ఎందరో తిరిగి ఏ పండుగకో, పబ్బానికో సొంతూళ్లకు వస్తున్నారు తప్పా, ఉపాధినిస్తున్న బెంగుళూరు నగరాన్ని వదలడంలేదు. మరి కొంతమందైతే వారి ఆధార్ కార్డులు కూడా అక్కడి అడ్రస్సులకు మార్చుకున్నారు. బాగున్నారు కదా..! సొంతూళ్లకు వచ్చేయచ్చు కదా అంటే.. ఏం చెయ్యాలి అక్కడికొచ్చి, పంటలు సాగు చేసి నష్టపోవాలా..! చేసేందుకు పనిలేక కుటుంబ పోషణ కోసం అప్పులపాలు కావాల అని అంటుండటం గమనార్హం. కొంతమంది అంతో ఇంతో చదువుకున్న యువకులైతే అధికంగా బేకరీలు, హెూటళ్లు నిర్వహించుకుంటూ, వ్యాపారాల్లో లాభాలను అర్జిస్తున్నారు. బెంగుళూరు మహా నగరంలోని యలహంక, ఎలక్ట్రానిక్ సిటీ, సిరిపోదు, హంగసంద్ర, బ్యాంకుకాలనీ, హెుస్కెరహళ్లి, తోగూరు, సింగసంద్ర, మత్తికెర, హెబ్బల్, మార్తళ్లి, సిల్క్‌బోర్డు ఇలా నగరంలో ప్రతిచోటా మన తెలుగువారు కనిపిస్తూనే వుంటారు...................................

కూలీల కష్టాలు అన్నీ ఇన్నీకావు... రాయలసీమ ప్రాంతం నుంచి బతుకు తెరువుకు బెంగుళూరుకు వెళ్లిన కూలీల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఉదయాన్నే జోబిలో కాస్త చిల్ల వుంటే ఓ టీతాగేసి అలా రోడ్లపైకి, ప్రధాన కూడళ్లలో వేచి వుంటే ఎవరో ఒకరు కూలీపనులకు తీసుకెళ్తే ఆరోజు పనిదొరికినట్టు. లేదంటే ఆరోజు పస్తే. నెలలో ఒక 20రోజులు పనిదొరికితే చాలని వేచి పనులకు పిలిచేవాళ్ల కోసం వేచి చూడాల్సిందేని వలసలు వెళ్లిన కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబమంతా వలస వెళ్లిన వారిలో కాస్తో కూస్తో చదువున్నవారు గార్మెంట్ పరిశ్రమలకు వెళ్తుంటారు. కొంతమంది అపార్ట్‌మెంట్లవద్ద సెక్యూరిటీ గార్డుల్లా పనిచేసుకుంటున్నారు. ఒకరోజు పనిదొరక్కపోయినా మరుసటి రోజైనా పని దొరుకుందన్న నమ్మకున్న ప్రజలకు, పెద్ద చదువులు చదివి సాఫ్ట్ వేరు ఉద్యోగాలు చేస్తున్న వారికి, ఇతర ఉద్యోగులకు, మన ప్రాంత వ్యాపారస్తులకు బెంగుళూరు మహానగరం బువ్వపెడుతోందని చెప్పుకోవచ్చు...............



**నాపేరు నాగప్ప... మాది శ్రీ సత్యసాయి జిల్లా, నల్లమాడ మండలంలోని కుటాలపల్లి గ్రామం. వర్షాలు లేక మా ప్రాంతంలో కరువుకాటకాలు అధికంగా వున్నప్పుడు బ్రతుకుతెరువు కోసం బెంగూళూరుకు వచ్చాను. సుమారు 20 ఏళ్లయ్యింది. బెంగుళూరులోనే మున్సిపాలిటీలో పనిచేస్తున్నాను. నా కుటుంబాన్ని పోషించుకుంటూ సంతోషంగానే వున్నా. నాలాగా చలామంది రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి బతుకుతున్నారు. 20ఏళ్ల క్రితం వచ్చిన నేను అప్పుడప్పుడూ సొతూరికి వెళ్లి వస్తుంటాను. బెంగుళూరు నగరం మాలాంటి వారు చాలమందికి బువ్వ పెడుతోంది.............**

**మా గ్రీన్ సిటీ అందరికీ నీడనిస్తుంది**
**రేవతి , ఎం.ఎస్..**
**లెక్చరర్**



బెంగుళూరు మహానగరంలో కేవలం తెలుగు వారు మాత్రమే కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వారూ ఇక్కడ బతుకుతున్నారు. ప్రాంతం, కులం, మతం బేధం లేదు మా నగరానికి. అందరినీ అక్కున చేర్చుకుని ఆకలి తీరుస్తుంది. కష్టాల్లో వున్న ప్రతి ఒక్కరికీ నిలువ నీడనిస్తుంది. గౌరవంగా బతికేందుకు దారి చూపుతుంది. బెంగుళూరు మహానగరం ఆదరించే అమ్మలాంటిది. లక్షల మంది ఇతర ప్రాంతాల వారొచ్చి బతుకు తున్నారు.

# ఏఐకి చిరునామాగా మారుద్దాం.. సిఎం చంద్రబాబు

(మొదటి పేజి (తరువాయి)

కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. లిఅంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సులిపారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ...........................



అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హెూం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో హిడ్మా..జల్లెడపడుతున్న భద్రతా దళాలు

**హైదరాబాద్, అక్టోబర్ 19 :**

కీలక మిలిటరీ నేత, ఫస్ట్ బెటాలియన్ కమాండర్ హిడ్మా తెలంగాణలోని అడుగుపెట్టినట్టు పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల లొంగిపోయిన మావో యిస్టులు ఇచ్చిన సమాచారం ప్రకారం 250 మంది అనుచరులతో హిడ్మా తెలంగాణలోకి ప్రవేశించినట్లు ప్రచారం సాగుతోంది. ఏప్రిల్లో జరిగిన కర్రెగుట్టల ఆపరేషన్ నుంచి తృటిలో తప్పించుకున్న హిడ్మా, ఆయన బెటాలియన్ తిరిగి కర్రెగుట్టల పైకి వచ్చినట్లు సమాచారం. అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతలు, గెరిల్లాలతో కలిసి సరిహద్దు దాటాడని, వారి రక్షణలోనే ఉన్నాడని చెబుతున్నారు. ఈ క్రమంలోనే హిడ్మాను పట్టుకునేందుకు భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి.మావోయిస్టులకు వరుసగా దెబ్బ మీద దెబ్బ తలుగుతూనే ఉం. కేంద్ర స్థాయి నాయకులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా ఇటీవల వరుసగా కీలక నేతలు లొంగుబాట పడుతున్నారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్ రావుతో పాటు వాసుదేవరావు వంటి కీలక నేతలు ఆయుధాలు విడిచి పోలీసులకు సరెండర్ అయ్యారు. కాగా మరికొంతమం ఇదే బాటలో ఉన్నారని ప్రచారం సాగుతోం. ఈ క్రమంలో పార్టీలో కీలక మిలిటరీ నేత, ఫస్ట్ బెటాలియన్ కమాండర్ హిడ్మా గురించి ఇప్పుడు తాజాగా చర్చ సాగుతుం. హిడ్మా ఇపుడు ఎక్కడ ఉన్నాడన్న చర్చ దేశమంతటా అన్ని వర్గాల్లో జోరుగా నడుస్తోం. కేంద్ర, రాష్ట్ర కమిటీల నేతలు సాయుధ పోరాట విరమణ ప్రకటించి, ఆయుధాలు అప్పగిస్తున్నారు. అయినప్పటికీ హిడ్మా మాత్రం ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా ఉద్యమంలో కొనసాగుతున్నారు. అయితే ఇపుడు హిడ్మాను భద్రతా దళాలు టార్గెట్ చేసినట్లు తెలుస్తోం. హిడ్మాను పట్టుకోకపోతే నక్సలిజం నిర్మూలన పూర్తి అయినట్టు కాదని ఛతీస్‌ఘడ్ పోలీసులు భావిస్తున్నారు. 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను పొట్టనబెట్టుకున్న చింతల్నారు దాడి నుంచి మహేంద్ర కర్మ సహా పలువురు కాంగ్రెస్ నేతలను, పోలీసులను హతమార్చిన జీరం ఘాటీ ఆంబుష్ వరకూ నేతృత్వం వహించింది హిడ్మాయేనని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. దీంతో హిడ్మాపై భద్రతా బలగాలు దృష్టి పెట్టాయి. హిడ్మా కోసం భద్రతా బలగాల స్పెషల్ ఆపరేషన్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. దండకారణ్యం జోన్లో సైనిక కమాండర్లలో హిడ్మా కీలకంగా ఉండటంతో ఇప్పుడు పార్టీ కార్యక్రమాల బాధ్యత ఆయన మీద పడినట్లు తెలుస్తోం. మావోయిస్టుల భారీ లొంగుబాటు కార్యక్రమంతో హిడ్మాలో టెన్షన్ మొదలైనట్లు ప్రచారం సాగుతోం. ఏప్రిల్లో జరిగిన ఆపరేషన్ కర్రెగుట్ట నుంచి తప్పించుకున్న హిడ్మా ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాడనే దానిపై స్పష్టత లేదు. కానీ ప్రస్తుతం తెలంగాణలోకి వచ్చాడన్న ప్రచారంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. పార్టీ అగ్రనేతలు హతం కావడం, పలువురు లొంగిపోవడంతో ప్రస్తుత పార్టీ బాధ్యతలు కేంద్ర కమిటీ సభ్యునిగా ఉన్న హిడ్మా, పొలిట్ బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి పై ఉన్నాయి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ భవిష్యత్తు వారిద్దరి మీదే ఆధారపడి వుందని ఆ పార్టీ సానుభూతిపరులు, మాజీ నక్సలైట్లు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీల నేతలే సాయుధ పోరాట విరమణ ప్రకటించి, ఆయుధాలు అప్పగిస్తుంటే.. ఏ మాత్రం అదరకుండా, బెదరకుండా పార్టీ లైనును కొనసాగిస్తున్న హిడ్మా పట్టుకోకపోతే నక్సలిజం నిర్మూలన పూర్తి అయినట్టు కాదని ఛత్తీస్‌గఢ్ పోలీసులు అంటున్నారు. అప్పటి వరకూ ఆపరేషన్ కగార్ ఆగబోదని స్పష్టం చేస్తున్నారు. 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించిన చింతల్నారు దాడి నుంచి మహేంద్ర కర్మ సహా పలువురు కాంగ్రెస్ నేతలను, పోలీసులను పొట్టన పెట్టుకున్న జీరం ఘాటీ ఆంబుష్ వరకూ నేతృత్వం వహించింది హిడ్మాయేనని వాళ్లు మండిపడుతున్నారు.కాగా, ఇటీవలే డీకేఎస్‌జడ్సీ కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా నియమితుడైన హిడ్మా, పొలిట్ బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతిఏదేవ్‌జీల పైనే ప్రస్తుతం మావోయిస్టు పార్టీ భవిష్యత్తు ఆధారపడి వుందని ఆ పార్టీ సానుభూతిపరులు, మాజీ నక్సలైట్లు అభిప్రాయ పడుతున్నారు. హిడ్మాను కాపాడుకోవడం ప్రస్తుతం ఆ పార్టీ లక్ష్యమని అంటున్నారు. హిడ్మా కనుక బతికి వుంటే తిరిగి పార్టీ ఆదివాసుల్లో బలం పుంజుకోవడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్తర్ పోలీసుల నుంచి కీలక సమాచారం లీకైం. ఇటీవలే లొంగిపోయిన హిడ్మా అనుచరుడు లక్మ్మా పోలీసులకు ఆయన ఆనుపానుల గురించిన సమాచారం అంంచాడని అంటున్నారు. ఏప్రిల్‌లో జరిగిన కర్రెగుట్టల ఆపరేషన్ నుంచి తృటిలో తప్పించుకున్న హిడ్మా, ఆయన బెటాలియన్ మే, జూన్‌లలో బసవరాజ్ సహా పలువురు నేతల ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో తిరిగి కర్రెగుట్టల పైకి వచ్చారని చెబుతున్నారు. అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతలు, గెరిల్లాలతో కలిసి సరిహద్దు దాటాడని, వారి రక్షణలోనే ఉన్నాడని లక్మ్మా చెప్పినట్టు సమాచారం. ఇదే నిజమైతే త్వరలోనే మరోసారి ''ఆపరేషన్ కర్రెగుట్టలు''ను కేంద్ర బలగాలు చేపట్టే అవకాశముందని బస్తర్ మీడియా వర్గాలు అంచనా వేస్తున్నాయి..................



కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ మావోయిస్టు వ్యతిరేక చర్యలకు సంబంధించి అడ్డు కాబోదని వివరిస్తున్నారు. మల్లోజుల, , తక్కళ్లపల్లి విప్లవ ద్రోహులుమావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది..

వరుస లొంగుబాట్లపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసిం. ఇటీవల తమ అనుచరులతో లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ సతీష్ విప్లవ ద్రోహులుగా మారారని మావోయిస్టు పార్టీ ఆరోపించిం. వారు కేంద్ర కమిటీతో చర్చించకుండానే తమ అనుచరులతో లొంగిపోయారని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతిని అభయ్ పేరుతో లేఖ విడుదల చేసిం. విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్చిన్నకారులు, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువులకు లొంగిపోయిన మల్లోజుల, ఆశన్న ముఠాను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని స్పష్టం చేసిం. వారికి తగిన శిక్ష విధించాల్సింగా విప్లవ ప్రజలకు పిలుపునిస్తున్నామని లేఖలో పేర్కొం. పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువులకు అప్పగించారని ఈ చర్య విప్లవ ద్రోహం, పార్టీ విచ్చిన్నకర చర్య అని పేర్కొన్నారు. సోను ఆయన అనుచరులు శత్రువులకు లొంగిపోతే లొంగిపోవచ్చు. కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెందిన ఆయుధ్నా పార్టీకి అప్పగించాలనే పార్టీ నిబంధనలు పాటించకుండా 50 ఆయుధాలను శత్రువులకు అప్పగించారని రాశారు. ఎందరో కామ్రేడ్స్ శత్రు సాయుధ బలగాలతో పోరాడి ప్రాణాలర్పించి వారి నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధ్నా శత్రువులకు అప్పగించడమంటే విప్లవ కారులను హత్య చేయడానికి/ విప్లవ కారులను హత్య చేయమని శత్రువులకు అంంచడమే నని మండి పడ్డారు. విప్లవ ద్రోహిగా మారిన మల్లోజులను ఆయనతో కలిసి శత్రువుకు లొంగిపోయిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యామ్నాయ సభ్యురాలు దీప, 10 మంది డివిజనల్ కమిటీ/కంపెనీ పార్టీ కమిటీ సభ్యులను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌తో ప్రాణభీతి ఉన్నవారెవరైనా లొంగిపోదలిస్తే లొంగిపోవచ్చు కానీ పార్టీకి, విప్లవ ప్రజలకు చెంన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఇ విప్లవ ద్రోహం మాత్రమే కాదని విప్లవ ప్రతిఘాతకత అవుతుందని రాశారు. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదని పేర్కొన్నారు. మారుతున్న విప్లవ యుద్ధ స్వభావిక లక్షణాలకు తగినట్టుగా మన రాజకీయ–సైనిక పంథా మరింత సంపన్నం చేసుకుని భారత విప్లవోద్యమాన్ని కొనసాగిద్దామని యావత్ దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. విప్లవోద్యమంలో వెనకంజలు, ఓటములు తాత్కాలికమేనని మల్లోజుల, సతీశ్ ముఠాల ద్వారా సృష్టించబడ్డ ఈ స్థితిని పార్టీలో ఏర్పడిన సంక్షోభంగా గుర్తించి ఈ సంక్షోభాన్ని అధిగమిద్దాం అని పిలుపునిచ్చారు. మల్లోజుల, సతీశ్ సరెండరైనా రేపు మరొకరు లొంగిపోయినా పార్టీ మాత్రం శత్రువుకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు. వర్గాలున్నంతకాలం ఈ వర్గపోరాటాలు వాటి ఉన్నత రూపాలుగా ప్రజా యుద్ధాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# పెట్టుబడులకు సహకరించండి

(మొదటి పేజీ (తరువాయి)



ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలని అన్నారు. ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ %–% 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్టేలియా %–% భారత్ నడుమ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండుదేశాల నడుమ %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఒక డిఏతో పండుగనా..

(మొదటి పేజి (తరువాయి)

చేసుకోమంటున్నారు. లెక్కప్రకారం నాలుగు డీఏలు ఇవ్వాలి.. ఒక్కసారి క్షేత్ర స్థాయిలోకి వచ్చి ఉద్యోగులతో మాట్లాడితే తెలుస్తోంది. రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో మోసం చేసి ముంచేశాడు. ఫీజు రియింబర్మెంట్ చెల్లించకుండా విద్యార్థులను మోసం చేశాడు. వైఎస్ జగన్ తీసుకువచ్చిన నాడు–నేడును చంద్రబాబు నీరుగార్చేశారు..వారం రోజులుగా ఆరోగ్య శ్రీ సేవలను బంద్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్ని ప్రైవేటీకరణ చేస్తున్నారు. పీహెచ్సీ వైద్యులు సమ్మె చేస్తున్నా... వారితో చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావాడం లేదు. చంద్రబాబు మారేడేమో అని ఉద్యోగులు అనుకున్నారు. ఉద్యోగుల డిఎ విషయంలో పెద్ద హైడ్రామా చేసే ప్రభుత్వం ఏదీ ఉండదేమో.. 16 నెలల్లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులకు మేలు చేసే ఒక్క నిర్ణయం తీసుకోలేదు. మసిబూసి మారేడు కాయ చేసి రాష్ట్రంలో ఏదో గొప్పగా జరిగిపోతుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఓపిఎస్ నే అమలు చేస్తానని చంద్రబాబు గతంలో చెప్పారు. ఇప్పుడు ఈ విషయం సుప్రీంకోర్టు లో ఉందంటున్నారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఏలాంటి అలవెన్సులు, బకాయిలు చెల్లించారు. పెన్షనర్ల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామన్న చంద్రబాబు.. ఆ కార్పోరేషన్ ఎక్కడ ఏర్పాటు చేశారు. ఉద్యోగ ఉపాధ్య వర్గాలు ఆగ్రహంగా ఉన్నాయని... ఉద్యోగ సంఘాలను పిలిచి ఒక్క డిఏతో మమ అనిపించారు కూటమీ పాలనలో ఉద్యోగం ఉన్నవాడు.. ఉద్యోగం లేని వాడు సంతోషంగా లేడు. 2.70 లక్షల వాలంటీర్లను పది వేలు ఇస్తానని మోసం చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం వల్ల ఖర్చు పెరిగిపోయిందని చంద్రబాబు మాట్లాడుతున్నారు. బేవరేజెస్లో 18 వేల ఉద్యోగులను తొలగించారు. ఫైబర్ నెట్ లో 2 వేల మంది ఉద్యోగులను తొలగించారు. ఎండియూ వాహనాల వ్యవస్థను రద్దు చేసి ఆనందం పొందుతున్నారు. ఆప్కాసన్ను రద్దు చేసే కార్యక్రమం చేస్తున్నారు.. చివరకు సచివాల ఉద్యోగులను కూడా మోసం చేశారు. చంద్రబాబు గతంలో బకాయిలు పెట్టిన రెండు డిఎలను వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెల్లించారు. ఆఖ వర్కర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచారు. వైఎస్ జగన్ వ్యవస్థలను విస్తృత పరిచారు. ఉద్యోగులకు బకాయిలను మనస్ఫూర్తిగా చెల్లించేందుకు వైఎస్ జగన్ ప్రయత్నించారు.' అని కురసాల తెలిపారు.

# ఏమప్పా శ్రీధర్...

(మొదటి పేజి (తరువాయి)

పేకాట, వ్యభిచారం లాంటి అసాంఘిక కార్యకలాపాలు కూటమి నాయకుల సహకారంతోనే కొనసాగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా వైసీపీ రాష్ట్ర ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలలు ప్రైవేటుకు అప్పగించవద్దని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రచ్చబండ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈనేపథ్యంలో మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి స్పందించి వీడియో సందేశాన్ని పంపారు. ఆ వీడియో సందేశంలో.. ఏమప్పా శ్రీధర్ మా నాయకుడు చంద్రబాబునాయుడు జూబ్లీహిల్స్‌లో పడుకుని నిద్రపోతున్నారంటావా.. ప్రపంచంలోనే రాష్ట్రాన్ని ఓ గుర్తింపు తెచ్చిన మహానాయకుడు చంద్రబాబు. గత ఐదేళ్లపాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చింది మీ పార్టీవారు కాదా.ప్రజలు చెవిలో పూలు పెట్టుకున్నారు, ఏమిచెప్పినా నమ్ముతారని మాట్లాడుతున్నావా. నీది నాలుకా తాటిమట్టా..శ్రీధర్ ఒకమాట గుర్తుపెట్టుకో. రాజకీయాల్లో నోటితీట, నోటి దురద ఉన్నోళ్లు రాజకీయాల్లో బాగుపడరు. నీకు ఆరెండూ వున్నాయి. నువ్వు బాగుపడవురా నాయనా..ఇది నీ ఖర్మరా నాయనా. ఏమి ఖర్మరా సామీ నాకు..నేను నీకు పాఠాలు చెబితే నువ్వు నాకు పాఠాలు చెప్పాలని చూస్తున్నావు.ఇదేమి కాల వైపరిత్యము, ఏమైనా మానసిక సమస్య వుందా..బాగా చూపించుకోరా నాయనా.. ఒకవేళ నువ్వు చూపించుకోకపోతే చెప్పరా నాయనా ఎంత ఖర్చయినా చూపించే ప్రయత్నం నేను చేస్తాను..నీకు గురువు పైన గౌరవం లేకపోయినా శిష్యుడిపైన నాకు ప్రేముంది. మారరా ఇప్పటికైనా..పుట్టపర్తిని అప్రతిష్టపాలు చేసే పనులకు ఎప్పుడూ సహకరించను.. లేనిపోని మాటలతో పుట్టపర్తిని కించపరచొద్దు అంటు మరిన్ని అంశాలతో కూడిన వీడియో సందేశం ద్వారా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమాధానం ఇచ్చారు.

# రాజధానిలో తీవ్ర కాలుష్యం

(మొదటి పేజి (తరువాయి)

అయింది. దీంతో రాజధాని ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రావట్లేదు. ఈ సీజన్‌లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది.వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఆదివారం ఉదయం వాయు నాణ్యత 269గా నమోదైనట్లు వివరించారు. హస్తినలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో 9 ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకివచ్చాయని పేర్కొన్నారు. ఆనంద్ విహార్‌లో 389, వజీర్‌పూర్ 351, జహంగీర్‌పురి 310, ద్వారక 310 ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత రీజియన్ లుగా ఉన్నాయని చెప్పారు.సిటీలో వాహన ఉద్గారాలు పెరగడంతో పటు చలికాలం కూడా తొడవగా కాలుష్యం పెరుగుదల తీవ్రమైనట్లు అధికారులు పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించారు. దీపావళి నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, వ్యర్థాల దహనం వల్ల ఢిల్లీలో వాయు నాణ్యత మరింత క్షీణించే ఛాన్స్ ఉందని ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది........................

# పున్నమిఘాట్ వద్ద దీపావళి

(మొదటి పేజి (తరువాయి)

నిర్వహిస్తున్నారు. చిన్నారులతో కలసి సిఎం దంపతులు వేడుకల్లో పాల్గొన్నారు. టపాసుల వెలుగులను సిఎం సెల్ ఫోన్‌లో బంధించారు. అట్టహాసంగా, కనుల విందుగా జరిగిన ఈ దీపావళి వేడులు అకట్టుకున్నాయి. వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'జీఎస్టీ సెలబ్రేషన్స్‌ని దసరాతో ప్రారంభించి, దీపావళితో ముగిస్తున్నాం. గడిచిన అయిదేళ్లలో మనం ఇటువంటి పండగలు జరుపుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. సూపర్ జీఎస్టీ పండుగ చాలా చక్కగా వ్యాపారస్తులు జరుపుకుంటున్నారు. ఒకప్పుడు నాలుగు వస్తువులు కొంటే ఇప్పుడు అదనంగా మరో నాలుగు కొంటున్నారు. విజయవాడ ఫెస్టివల్ చాలా బాగా నిర్వహించారు. దసరా అంటే ఒకప్పుడు కలకత్తా గుర్తు వచ్చేది. కానీ ఇప్పుడు విజయవాడ గుర్తొచ్చే విధంగా ఫెస్టివల్ నిర్వహించారు. అని కితాబునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేబట్టిని సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. గతంతో పోల్చుకుంటూ అన్ని వర్గాలవారు కూటమి పాలనలో సంతోషంగా వున్నారన్నారు. ప్రతి ఇంటో సంతోషంగా దీపావళి పండుగ జరుగుతోందంటే అందుకు కారణం కూటమి పాలనేనన్నారు. రాష్ట్ర ప్రజలందరకీ మరొక్కసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు సిఎం దంపతులు.

# వైసిపి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా రాధా యాదవ్

**గుత్తి, అక్టోబర్ 19:**



వైయస్సార్‌సిపి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా గుత్తి మండలానికి చెందిన రాధా యాదవ్‌ను నియమిస్తూ ఆదివారం వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. గుత్తి మండలం సూరసింగనపల్లి గ్రామానికి చెందిన రాధాయాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపిలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన వైఎస్ఆర్సిపి అధిష్టానం ఆమెను అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకం నుంచి త్వరలో జిల్లా పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నిర్మించినందుకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వై.వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.



నగదు వితరణ చేస్తున్న దృశ్యం

# క్యాన్సర్ బాధితుడికి నగదు వితరణ

**తాడిపత్రి, అక్టోబర్ 19:**

స్థానిక టైలర్స్ కాలనీ వివేకానంద ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి నగదు వితరణ గావించారు. ఈసందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు నారబోయిన శంకర్ మాట్లాడుతూ అనంతపురం పట్టణం వేణుగోపాల్ నగర్ లో నివసిస్తున్న ఆర్య వైశ్య నిరుపేద కుటుంబానికి చెందిన కిరణ్ కుమార్, కృష్ణకుమారి దంపతుల కుమారుడు చిన్నికృష్ణ(11) కు మూడు సంవత్సరాల క్రితం బ్లడ్ క్యాన్సర్ వ్యాధి వైద్యానికి దాదాపు లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్యాన్సర్ పూర్తిగా నయం కాకుండానే త్రోట్ క్యాన్సర్ గా రూపాంతరం చెందిందన్నారు. దీనికోసం బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ట్రీట్మెంట్ చేయాలని డాక్టర్లు సూచించారని, దీనికోసం దాదాపుగా 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారని తెలిపారు. చిన్నికృష్ణ ప్రస్తుతం బెంగళూరులోని శ్రీ శంకర కాన్సర్ ఫౌండేషన్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడని, వీరు సహాయం కోసం మా సేవా సంస్థను ఆశ్రయింవారని, చికిత్స కొరకు ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ తరఫున 25 వేల రూపాయల నగదును చిన్ని కృష్ణ తండ్రిగారైన కిరణ్ కుమార్ కి అందజేశామని తెలిపారు. ఈ సమావేశంలో సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గుర్రప్ప, ట్రెజరర్ శ్రీ రంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కుమారస్వామి, నాగభూషణరావు, చంద్రశేఖర్, కమిటీ సభ్యులు పెద్దయ్య, హరి నారాయణ, మురళీధర్ గుప్తా, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 19:**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు శ్రీనివాస్, సౌదామణి దంపతుల పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 200 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, నబిరసూల్, శ్రీ చంద్రశేఖర్, రామకృష్ణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



నగదు వితరణ చేస్తున్న దృశ్యం

# రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలు

## హెచ్‌ఎం టీవీ రిపోర్టర్ రంగనాయకులు..

**తాడిపత్రి, అక్టోబర్ 19:**

మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామం సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హెచ్ఎం టీవీ రిపోర్టర్ రంగనాయకులు తీవ్రగాయల పాలయ్యాడు. ఇగుడూరు గంగమ్మ ఆలయ దర్శనానికి రంగనాయకులు భార్య అశ్వినితో కలిసి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ట్రాక్టర్ ఢీ కొనడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు తగిలాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



తీవ్ర గాయాల పాలైన రిపోర్టర్ రంగనాయకులు



ట్రాక్టర్ కిందకు దూరిన ద్విచక్ర వాహనం

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**గుత్తి, అక్టోబర్ 19:**

యాడికి మండలం రాయల చెరువు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన డేనియల్ దంపతులను ఆదివారం గుత్తిలో పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ మండలాలకు చెందిన హెచ్ఎంలు, పలువురు రాజకీయ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఆదివారం గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న విరూపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు డానియల్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటేశుడు యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి



డానియల్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు డానియల్ సన్మానిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

టీచర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి , ఉరవకొండ మాజీ జడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, డిప్యూటీ డీఈవోమల్లారెడ్డి, పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు సుంకన్న, సుభాన్‌తోపాటు పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డేనియల్ ఉపాధ్యాయుడిగా పనిచేసి ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసే సమయానికి ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల కుటుంబ సభ్యుల నుండి ఎనలేని ఆదరణ పొందారన్నారు. విధి నిర్వహణలో ఆయన అంకితభావానికి బాధ్యతాయుత వ్యవహారానికి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. న్నారు. ఈ సందర్భంగా వారు డేనియల్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పెద్దవడుగూరు, యాడికి మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన దుకాణ యజమానులు

**గుత్తి. అక్టోబర్ 19:**

శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంని ఆలూరులోని వారి స్వగృహంలో ఆదివారం గుత్తి పట్టణం గుంతకల్లు రోడ్డులోని దుకాణాల యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టణంలోని గుంతకల్లు రోడ్డు పక్కన గల దుకాణాలను సంబంధిత



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన పట్టణ దుకాణాల యజమానులు



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన పట్టణ దుకాణాల యజమానులు

కాంట్రాక్టర్ కూల్చివేయడానికి నోటీసులు జారీ చేశాడని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ షాపులు పెట్టుకున్న వారందరికీ తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో షాపు యాజమానులు తెలుగుదేశం పార్టీకి, గుమ్మనూరు ఫ్యామిలీకి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, గుత్తి 22వ వార్డు, 190వ బూత్ ఇన్చార్జి వీరన్న గౌడ్, దేవేంద్ర గౌడ్, కృబన్న గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,షాపు యజమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపురూప కలయిక

## ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకొన్న విద్యార్థులు..

**రొళ్ల, అక్టోబర్ 19 :**

మండల పరిధిలోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవతరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అపురూపంగా పాఠశాలలో కలిశారు. ఈ సందర్భంగా అనాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు సంతోషంగా గడిపారు. తమకు విద్యను నేర్పిన గురువులను స్మరించుకుంటూ వివిధ స్థాయిలో స్థిరపడిన వారు తమ గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణంలో గురుపూజోత్సవం,సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. ఈసందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గురువులతో పూర్వవిద్యార్థులు

# వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

## వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు..

**అమరాపురం, అక్టోబర్ 19:**

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అమరాపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ప్రస్తుతం ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడానికి కృషి చేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి కోటి సంతకాలను ప్రజల నుంచి సేకరించి గవర్నర్ కు పంపడం జరుగుతుందని స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మెడికల్



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



కోటి సంతకాల సేకరణకు హాజరైన వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు

కళాశాల ప్రైవేటీకరణ చేయడం ఆపాలని నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగడతామని తెలిపారు. అనంతరం కోటి సంతకాల సేకరణ ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్,ఎంపీటీసీ లు హనుమంతరాయ,, నారాయణ, నాగభూషణ్,, కే.శివరం సర్పంచ్ చిత్తప్ప, తమడేపల్లి సర్పంచ్ సదానంద గౌడ్, మాజీ డైరెక్టర్ పీరకేతప్ప, మాజీ సర్పంచ్ ప్రసాద్, ఆటో తిప్పయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ ప్ప మద్దనకుంట పంచాయతీ కన్వీనర్ రవికుమార్, సీనియర్ నాయకులు నాగోనపల్లి చంద్రశేఖర్, హేమావతి మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్ గునేపల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణను ప్రారంభించిన మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్. సంతకాల సేకరణలో ఎంపీటీసీ హనుమంతరాయ నారాయణ నాగభూషణ్ సర్పంచ్ సదానంద గౌడ్ చిట్టప్ప తదితరులు



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

# విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**తాడిపత్రి, అక్టోబర్ 19:**

మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో మంచినీటి సంపు వద్ద ట్రాన్స్ఫార్మర్ చాలా క్రిందకు ఏర్పాటు చేసి ఉండటంతో ఆదివారం మీ మేత కోసం వెళ్ళిన ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. గ్రామానికి చెందిన పొట్టిపాటు బాలకృష్ణ అనే రైతుకు చెందిన ఎద్దు మృతి చెందటంతో, దాదాపు 80వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ఈ ప్రాంతంలో పాఠశాల విద్యార్థులు తిరుగుతూ ఉంటారని, ఈ ట్రాన్స్ఫార్మర్ కింద ఉండటం వలన ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తక్షణం ఈ ట్రాన్స్ఫార్మర్ ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఎర్రగుంటపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వైకాపా కార్యకర్తపై టీడీపీ శ్రేణుల దాడి

**తాడిపత్రి, అక్టోబర్ 19:**

స్థానిక తహశీల్దారు కార్యాలయం సమీపంలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్రగుంటపల్లి నాగేశ్వర్ రెడ్డిని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కర్రలతో దాడి చేశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వర్ రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు.




గాయపడిన నాగేశ్వర్ రెడ్డి

# ఎరువులు పశువుల దాణా, టార్పలిన్ సిద్ధం

**అమరాపురం, అక్టోబర్ 19:**

మండల కేంద్రమైన అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్పీక్ కంపెనీ వేప పిండి 50 కేజీలు ధర 1500 రూపాయలు అలాగే 12..6 టన్నులు యూరియా రావడం జరిగిందని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ పేర్కొన్నారు. ఈ నెల 21 మంగళవారం నుంచి కావలసిన రైతులు కొనుగోలు చేసుకోవచ్చని వారు తెలిపారు. రైతులకు కావలసిన డిఏపి కాంప్లెక్స్, వాటర్ సాలిబుల్ ఎరువులు, పశువుల దాణా, టార్పలిన్ అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, డైరెక్టర్ దాదా పీర్, ధనుంజయ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



గోడౌన్‌కు చేరిన యూరియా

# ఎన్‌టిఏ కార్యదర్శి శివశంకర్‌కు సన్మానం

**తనకల్లు, అక్టోబర్ 19:**

తనకల్లు మండల కేంద్రానికి చెందిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. శివశంకర్‌ను ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శులు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టిఏ కార్యదర్శి శివశంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**వైసిపి కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ..**



**తనకల్లు, అక్టోబర్ 19:** తనకల్లు మండల ప్రజలకు వైసీపీ కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి నరక చతుర్దశి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రాబోయే ఎన్నికల్లో అసలైన దీపావళి జరుపుకుంటుందని వైసీపీ తిరిగి అధికారం చేపడుతుందని అప్పుడే రాష్ట్ర ప్రజలకు అసలైన దీపావళిని తెలియజేశారు ముఖ్యంగా తనకల్లు మండల ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూటమి కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు

**తెదేపా కన్వీనర్ తొట్ల రెడ్డి శేఖర్ రెడ్డి..**



**తనకల్లు, అక్టోబర్ 19:** తనకల్లు మండల ప్రజలకు తెదేపా కన్వీనర్ తొట్టి రెడ్డి శేఖర్ రెడ్డి నరక చతుర్దశి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గత అయిదు సంవత్సరాల తరువాత అసలైన దీపావళి జరుపుకుంటున్నారని ఇప్పుడే రాష్ట్ర ప్రజలకు అసలైన దీపావళిని తెలియజేశారు. ముఖ్యంగా కూటమి కార్యకర్తలకు నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

## వ్యక్తి ఆత్మహత్య

**ముదిగుబ్బ, అక్టోబర్ 19:** ముదిగుబ్బ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో రమేష్ (38) ఆదివారం తను నివాసం ఉంటున్న ఇంటిలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బకు చెందిన లత పులివెందులకు చెందిన రమేష్ ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. అనంతరం ముదిగుబ్బలో కాపురం అంటూ కూలి పనికి వెళ్లేవారు. గత కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లత సోదరులు వచ్చి ఇద్దరినీ మందలించి వెళ్లినట్లు తెలిపారు. అయితే ఏమైందో ఏమో కానీ ఉన్నఫలంగా తన ఇంట్లోనే చీరతో ఉరేసుకుని చనిపోయినట్లు ఆమె చెప్పారు. ఆదివారం ఉదయం లత తన కొడుకుతో పుట్టింటి వద్దకు వెళ్ళింది. ఆ సమయాన ఉరేసుకున్నాడు. రమేష్ తోటి కూలి పనికి వెళ్లేందుకు రమేష్ ఇంటి వద్దకు వచ్చాడు. అప్పటికే ఇంటిలో ఉరికి వేలాడుతూ కనిపించాడు వెంటనే ఆ కూలి పోలీస్ స్టేషన్ కు వచ్చి విషయం తెలియజేశాడు. విధుల్లో ఉన్న ముదిగుబ్బ సిఐ శివరాముడు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

## వైయస్సార్సీపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి..**

**బత్తలపల్లి, అక్టోబర్ 19:** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త చంద్రగిరి లోక్‌నాథరెడ్డి కుటుంబాన్ని వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు . ఆదివారం లింగారెడ్డి పల్లి గ్రామంలోని లోకానాథరెడ్డి ఇంటికి వెళ్లిన కేతిరెడ్డి, కుటుంబ సభ్యులైన భార్య సుహాసిని, పిల్లలు, తల్లిని పరామర్శించారు. మృతుని మంచితనాన్ని గుర్తు చేసుకుంటూ, "ఆరోగ్యంగా ఉండేవాడు, ఇలా జరగడం బాధాకరం" అన్నారు. పార్టీ కోసం చురుకుగా పనిచేసిన లోక్ నాథరెడ్డి సేవలను కొనియాడారు. కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులను ఓదార్చి, "మీరు ధైర్యంగా ఉండాలి. ఎటువంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు.? అదేవిధంగా పార్టీ నేతలు గుర్రం నరసింహరెడ్డి, గుర్రం పరమేశ్వరరెడ్డిలను కూడా పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. ఈ పరామర్శలో పార్టీ నాయకులు కమతం ఈశ్వరయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, కోటి సురేష్ కుమార్, షరాఫ్ యోగానంద ఆచారి, సాకే సురేష్, లోకేష్, బిల్లే సూరి, బిల్లే వెంకటనారాయణ, శ్రీరాములు, చైతన్య రెడ్డి, బొంతల నారాయణస్వామి, బొంతల ప్రతాప్, బొంతల రాఘవ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమారికాంబదేవి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కరపత్రాలు విడుదల

**అమరాపురం, అక్టోబర్ 19:** మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో పురాతన కాలంనాటి శ్రీమారెమ్మ దేవి దేవస్థానాన్ని పునర్నిర్మించారు. దేవస్థానంలో పురాతన విగ్రహం లేనందున కొత్తగా మారికాంబ దేవి విగ్రహం చేయించి విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈనెల 27న సాయంకాలం 4 గంటలకు గంగా పూజ, 28న ఉదయం 5 గంటలకు బ్రాహ్మీ ముహూర్తంలో శ్రీ మారికాంబదేవి విగ్రహ ప్రతిష్ఠ , మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయని నిర్వాహకులు గౌడరు రామన్న, గొంచి ఈరన్న, సుబ్బరాజు, సిద్ధప్ప, శివన్న, శ్రీనివాసులు, సిద్దేశ్వర, తిప్పేస్వామి, రాజప్ప ఈశ్వరప్ప గ్రామస్తులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తాదులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



దేవస్థానం కమిటీ సభ్యులు



శ్రీ మారికాంబా దేవి విగ్రహ ప్రతిష్ఠ కరపత్రాలు విడుదల. చేస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం.. ఒకరికి తీవ్ర గాయాలు ..**

**నల్లమాడ, అక్టోబర్ 19:** ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు దుర్మరణం పాలవడంతో పాటు ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నల్లమాడకు చెందిన లక్ష్మణ్ సాయి, అరుణ్ కుమార్, బన్నీ ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో కదిరికి బయలుదేరారు. బొగ్గలపల్లి వరకు వెళ్లి తిరిగి వెనక్కి వస్తూ గోపేపల్లి, రాగానిపల్లి గ్రామాల మధ్యలో ఉన్న మలుపులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టారు. పక్కనే ఉన్న బండరాళ్లపై పడటంతో అరుణ్ కుమార్ (18), లక్ష్మణ్ సాయి (21) అక్కడికక్కడే మృతి చెందారు. బన్నీకి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సిఐ నరేందర్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. గాయాల పాలైన బన్నీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అరుణ్ కుమార్, లక్ష్మణ్ సాయి మృతదేహాలను పోస్టుమార్టం పంపించి కేసును నమోదు చేసుకున్నారు..

***దీపావళి రోజున విషాదం..***

ఉదయాన్నే దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చి వేడుక జరుపుకోవాలని యువకులు మృత్యువడి చేరడంతో వారి కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. పండుగ రోజు ఇంట్లో ఉంటారనుకుంటే శవాలుగా మిగిలారని మృతుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించడం కలచివేసింది.



తీవ్ర గాయాలపాలైన బన్నీ



మృతి చెందిన అరుణ్ కుమార్, లక్ష్మణ్ సాయి

## మడకశిరలో విష సంస్కృతికి తావులేదు

**ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు . బాధిత రైతుకి పది వేలు ఆర్థిక సహాయం .. వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మినారాయణ ..**

**రోళ్ల, అక్టోబర్ 19 :** మడకశిర నియోజకవర్గంలో విష సంస్కృతికి తావులేకుండా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొంటుందని వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఈరన్న తెలిపారు. రోళ్ల మండలం హనుమంతన పల్లి గ్రామంలో రంగనాథ్ అనే రైతు పొలంలో శుక్రవారం రాత్రి దాదాపుగా 100 వక్క చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన ప్రాంతాన్ని ఆదివారం వారు పరిశీలించారు.ఆంధ్ర ప్రదేశ్ కుంచిటిగ, వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ ఉదయం నరికివేసిన తోటను పరిశీలించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు.ఈ దుశ్చర్య కు పాల్పడిన ఎంతటి వారైనా కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నాలుగైదు సంవత్సరాలు వక్క చెట్ల ను పెంచిపోషించి పంట చేతికి వచ్చే సమయంలో చెట్ల ను నరకివేయడం సరికాదన్నారు. మడకశిర నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరని ఇలాంటి ప్రాంతంలో విష సంస్కృతికి బీజం పోయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాడిపత్రి, ధర్మవరం, కర్నూల్ ప్రాంతాల్లో ఇలాంటి దుశ్చర్య జరిగేవన్నారు. మడకశిర నియోజకవర్గం కర్ణాటక ప్రాంతానికి అనుకోని ఉండడంతో ఊటీ ని తలపిస్తుందన్నారు. రైతు మళ్లీ నరకివేత కు గురైన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు తెచ్చి పెంచుకోవడం కోసం తనవంతుగా వక్కలిగా ఛైర్మన్ లక్ష్మినారాయణ 10,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న,మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,తాలూకా బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, వైస్ సర్పంచ్ రాజు, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,యువ నాయకులు ఆనంద్, బాలకృష్ణ, మారన్న, నాగరాజు, నారాయణ, రంగనాథప్ప, శ్రీరంగ, బూత్ ఇంచార్జ్ నగేష్,మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, డీలర్ నరసింహమూర్తి,ఫీల్డ్ అసిస్టెంట్ లు ఎంజారప్ప, మూర్తి, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మినారాయణ





నరికివేసిన వక్కచెట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు. బాధిత రైతు రంగనాథ్‌కు చెక్కు అందిస్తున్న వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మినారాయణ

## మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

**రౌడీ షీటర్లకు హెచ్చరిక.. ఎస్ఐ సోమశేఖర్..**

బత్తలపల్లి, అక్టోబర్ 19: మహిళలు,చిన్న పిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సోమశేఖర్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ పర్యవేక్షణలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రౌడీ షీటర్లు, సస్పెక్టులు, గతంలో నేరాలకు పాల్పడిన వారితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు.?ఈ సందర్భంగా ఎస్ఐ సోమశేఖర్ మాట్లాడుతూ, ఇకపై ఎవరైనా మహిళలు, చిన్న పిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించినా, దాడి చేసినా, లైంగికంగా వేధించినా, మరే రకంగా ఇబ్బంది పెట్టినా, వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. గతంలో జరిగిన నేరాలను మరచిపోండి, మునుముందు సత్ప్రవర్తనతో మెలగాలి అని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడకుండా, ఇతరులను నేరం చేయమని ప్రోత్సహించినా లేదా పాల్గొన్న అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం, వారు ఇకపై ఎలాంటి నేరాలు చేయబోమని రౌడీ షీటర్ల నుంచి లిఖితపూర్వక స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్





రోగులకు బిపి పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ బసవరాజు, స్త్రీవ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**180 మందికి ఉచిత పరీక్షలు.. మందులు పంపిణీ..**

**అమరాపురం, అక్టోబర్ 19:** అమరాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగుల నుంచి అనూష స్పందన లభించింది. ఈ సందర్భంగా చిత్రదుర్గా నుంచి వచ్చిన శ్రీ వ్యాధి నిపుణులు జ్యోతి విజయ్ కుమార్, 100 మంది రోగులను పరీక్షించారు. వారికి సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా ఐరన్ లోపంతో ఉన్న బాధపడుతుండడం గమనించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పావగడ నుంచి వచ్చిన సామాన్య వ్యాధి నిపుణులు ఓంకార నాయక్ 80 మంది రోగులను పరీక్షించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. రోగులకు వైద్య ఆరోగ్యమైతి కూటమి., మరియు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గ వారిచే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య ఆరోగ్యమైతే కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజు, రమేష్, అజయ్ తదితరులు ఉన్నారు.



రోగులను పరీక్షిస్తున్న పావగడ డాక్టర్ ఓంకారనాయక్





ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న చిత్రదుర్గ యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ వారు. పాల్గొన్న వైద్య సిబ్బంది

## ఘనంగా కల్లమడప్పస్వామి, వశికేరప్పస్వామి గ్రామోత్సవం

**బత్తలపల్లి, అక్టోబర్ 19:** మన జీవన ప్రయాణంలో దైవం పట్ల ఉండే అచంచల విశ్వాసం, సాంప్రదాయాల పట్ల మన గౌరవం తరతరాలకు వారసత్వంగా అందించే గొప్ప సంస్కృతికి నిదర్శనం. మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామం శనివారం రాత్రి అటువంటి ఆధ్యాత్మిక శోభతో వెలిగింది. ?బొంతల వంశస్తుల ఆధ్వర్యంలో కొడిమి కల్లమడప్పస్వామి, మరూరు వశికేరప్పస్వామిల గ్రామోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించారు. బొంతల ఈశ్వరయ్య, పావని దంపతులు తమ నివాసం నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. పెద్ద పెద్ద డ్రమ్ముల మోతలతో దద్దరిల్లిన ఊరేగింపులో, భక్తుల కోలాహలం మధ్య స్వామి పూజార్ల అద్భుత విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు భక్తి పారవశ్యంతో నారికేళాలను సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ?సాంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ ఉత్సవం అనంతరం, ఆదివారం భక్తులందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ దైవ కార్యానికి మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో పాటు వైఎస్సార్సీపీ నాయకులు కమతం ఈశ్వరయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, కోటి సురేష్ కుమార్, షరాబ్ యోగానంద ఆచారీ, గుర్రం నరసింహారెడ్డి, బిల్లే సూర్యనారాయణ, పూజారి కల్లమడప, పూజారి మహేష్, బొంతల నారాయణస్వామి, వీరనారప్ప, కేశవ, ప్రతాప్, రాఘవ, హరి, రమేష్ తదితరులు హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.



పూజలు అందుకుంటున్న కుడిమి కల్లమడప్ప స్వామి



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

# సత్య సాయి మందిరం నిర్మాణానికి రూ.లక్ష వితరణ

**హిరమండలం, అక్టోబర్ 19:**
హిరమండలం లోని దేవరశెట్టి వీధిలో నిర్మిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి నూతన మందిర నిర్మాణానికి హిరమండలం గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ సింహాద్రి సాయిరాం లక్ష రూపాయలు శ్రీ సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు అందవరపు. అబ్బాయి కి అందజేశారు. ఈ సందర్భంగా దాత సాయిరాం మాట్లాడుతూ భవిష్యత్తులో మందిర అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అందవరపు.వెంకట బుచ్చిబ్బాయి, జోనల్ కన్వీనర్ బెహరా సురేష్, సాంకేతిక సలహాదారులు శనగల సాయిబాబా, సంస్థ సలహాదారు సింహాద్రి కాళీ ప్రసాద్ శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ ఊన్న.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



లక్ష రూపాయల విరాళం అందజేస్తున్న ఎన్ఆర్ఐ సాయిరాం

# రాష్ట్రానికి గూగుల్ సేవలు రావడం అభినందనీయం

## ఎంపీపీ సులోచన గుర్రప్ప యూనియన్ ఇంచార్జ్ రామ్మూర్తి ..

**రామకుప్పం, అక్టోబర్ 19:**
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో గూగుల్ సేవలు విశాఖకు రావడం అభినందనీయమని ఎంపీపీ సులోచన గుర్రప్ప యూనియన్ ఇంచార్జ్ రామ్మూర్తి పేర్కొన్నారు. ఆదివారం విజలాపురం వేణుగోపాలస్వామి ఆలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేద ప్రజలు సుఖంగా జీవించేలా జీఎస్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం 18 శాతాన్ని ఐదు శాతం గా, ఐదు శాతాన్ని సున్నా శాతంగా అమలు చేసిన ఘనత ప్రధానమంత్రి మోడీ, సీఎం చంద్రబాబు కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, నేతలు కుమార్ వేణుగోపాల్ గౌడ్, రవి, నారాయణదాసు, జనార్దన్ రెడ్డి ,విశ్వనాథ్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం, నాగరాజు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న నేతలు

# ఉచిత రక్త పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

**రామకుప్పం, అక్టోబర్ 19:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత రక్త పరీక్షలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గోరివి మాకులపల్లి పంచాయతీలో రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తపరీక్షలు చేసుకొనేవారు ఉదయం పరకడుపున ఏడు నుంచి తొమ్మిది వరకు పరీక్షించుకోవాలన్నారు. శిబిరంలో షుగర్, లివర్ ప్రొఫైల్, కిడ్నీ, కొలెస్ట్రాల్, సి బి సి తదితర వాటిని పరీక్షించి ఫలితాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, ఆనంద రెడ్డి, వెంకటరెడ్డి, భీమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.



రక్త పరీక్షల శిబిరంలో పాల్గొన్న నేతలు

## నేడు కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో

# కేదారేశ్వరి వ్రతం

**రామకుప్పం, అక్టోబర్ 19:**
స్థానిక అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక కేదారేశ్వర అమ్మవారి వ్రతం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం సాయంత్రం వరకు అమ్మవారి వ్రత పూజలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలోని ప్రజలు అమ్మవారి నోములను ఆలయంలో నిర్వహించినట్లు తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో ఆయుధపూజ

**రామకుప్పం, అక్టోబర్ 19:**
స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయుధ పూజను నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కార్యాలయంలో ఆయుధాలకు విశేష పూజలు చేసి వేద పండితులు నాగరాజు స్వామి గణపతి పూజ మంత్రోచ్చారణతో నేతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల, అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి,నరసింహులు, రామ్మూర్తి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, చలపతి, విశ్వనాథ్, రఘు, రాజసింహ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో ఆయుధ పూజ చేస్తున్న కూటమి నేతలు

# కల్లుకుంటలో పడకేసిన పారిశుద్ధ్యం

## పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది..

**పెద్దకడబూరు, అక్టోబర్ 19 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందని ఐ టీడీపీ నాయకులు ఎండీ షఫీ ఆదివారం పేర్కొన్నారు. ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జాడ కనిపించడం లేదన్నారు. గ్రామంలోని బీసీ కాలోనిలో హెూటల్ ఇస్మాయిల్ ఇంటి దగ్గర కంపువాసన కొడుతున్నా గ్రామ పంచాయతీ చూసి చూడనట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. పారిశుద్ధ్య లోపాన్ని భరించలేక పోతున్నామని వాపోయారు. దీనికి తోడు ముళ్ళ కంపులు వేపుగా పెరగడంతో ఆ ముళ్ళకంప పైనుంచి పాములు ఇంట్లోకి ప్రవేశిస్తున్నాయన్నారు. అధికారులు స్పందించి వెంటనే ఇంటి పక్కన ఉన్న దిబ్బను తొలగించాలని డిమాండ్ చేశారు. చిన్న వర్షం వచ్చిందంటే వాసన భరించలేకపోతున్నామన్నారు రాత్రి వేళల్లో దోమలు విపరీతంగా ఉన్నాయని, గ్రామంలో శానిటేషన్ లేదని, పందుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, ఎందుకు అధికారులు వీటిపై స్పందించడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రతి కాలనీలో నాయకులు తిరిగి అది చేస్తాం, ఇది చేస్తామంటారు తప్పా చివరకు ఎన్నికలు ముగిసిన వెంటనే అడిగే నాథుడు కూడా ఉండడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలనీలో విష జ్వరాలతో కొంతమంది మహిళలు, చిన్న పిల్లలు బాధపడుతున్నారని, వృద్ధులు మంచానికి పరిమితం అయ్యారని అన్నారు. గ్రామంలో టైఫాయిడ్, మలేరియా జరాలతో కొందరికి చికిత్స నిమిత్తం ఆదోనికి వెళుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో శానిటేషన్ ప్రారంభించే విధంగా చూడాలని, లేకపోతే ప్రజా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



హెూటల్ ఇస్మాయిల్ ఇంటి వద్ద దిబ్బ ఉన్న దృశ్యం



ముళ్ల కంపల వద్ద లోపించిన పారిశుద్ధ్యం

# చుక్కలు చూపిస్తున్న బాణసంచా ధరలు..

## కోనుగోలుదారుల గగ్గోలు ..

**హిరమండలం, అక్టోబర్ 19:**
ఈసారి బాణసంచా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. గతంతో పోలిస్తే ఈసారి ధరలు భారీగా పెరిగాయని ప్రజలు అంటున్నారు. హిరమండలం మండలంలోని శాస్త్రులపేట బాణాసంచా గొడౌన్ వద్ద చేపడుతున్న అమ్మకాలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయని కోనుగోలు దారులు ఆరోపిస్తున్నారు .యజమాని లైసెన్స్ పొంది మందుగుండు సామగ్రి నిల్వ గొడౌన్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి ఏడాది దీపావళి,నాగుల చవితి పర్వదిన పండుగలకు మందు గుండు సామాన్లు అత్యవసరమైన వస్తువుగా మారింది. దీంతో ఎంత ధర పలికిన మందు గుండు సామాన్లు కొనుగోలు చేసి ఆనందోత్సవాల జరుపుకోవడం ఆనవాయితీ.వీటిని ఆసరాగా తీసుకుని యజమాని తన ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి అమ్మకాలు చేపడుతున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి.ఈ ఏడాది మండలంలో రిటైల్ మందుగుండు అమ్మకాలు దుకాణాలు ఏర్పాటు చేయక పోవడం భారీ ధరలకు అమ్మకాలు చేపడుతున్నారని కోనుగోలు దారులు ఆవేదన వ్యక్తంచేశారు.నిబంధనలు పాటించకుండా అమ్మకాలు చేపడుతున్నారని ఆరోపించారు.ఎవరైనా కొనుగోలుదారులు ఎదురు తిరిగితే దౌర్జన్యం చేసే సంఘటన కూడా చేసుకున్నాయని, ఇందుకు గతంలో కొనుగోలుదారులకు యజమానికి మధ్య ఘర్షణ జరిగి దుర్భాషలాడుకుని తోపులాటకు దారితీసిన సంఘటనలు ఉదహరిస్తున్నారు.ధరలు నియంత్రించవలసిన అధికారులు తమకు పట్టని విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాణా సంచా నిల్వ గొడౌన్ తనీఖిలు చేపట్టి సామాగ్రి నాణ్యత, పాటిస్తున్న నిబంధనలు, పరిశీలించి సామాన్యులకు అందుబాటులో మందుగుండు సామగ్రి అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



టపాసుల విక్రయ స్టాళ్లు



టపాసుల విక్రయ స్టాళ్ల వద్ద కోనుగోలుదారులు

# పరిగి కేంద్రంగా ఎంపీపీ, ఎంపీటీసీల పంచాయతీ

## చేతులెత్తేసిన జిల్లా నాయకులు ..

**రోళ్ల, అక్టోబర్ 19 :**
రోళ్ల ఎంపీపీ, ఎంపీటీసీల పంచాయతీ పరిగి మండలకేంద్రంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీపీ పదవి సెప్టెంబర్ 23 నాటికి 4 సంవత్సరాలు పూర్తి కావడం తో ఎంపీపీ తోపాటు ఇద్దరు వైస్ ఎంపీపీ లను పదవుల నుంచి దింపాలని మిగతా ఎంపీటీసీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్, సి ఇ ఓ, ఆర్ డి ఓ, ఎంపీడీఓ లకు అవిశ్వాస తీర్మానానికి వినతిపత్రం అందించిన విషయం తెలిసిందే. జిల్లా అధిష్టానానికి సమన్వయ కర్త దృష్టికి ఈసమస్యను తీసుకెళ్లారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ లను రాజీనామా చేసేలా చూడాలని విన్నవించారు. కాని సమస్యను పరిష్కరించడం లో జాప్యం కారణంగా ఎంపీటీసీ లు అవిశ్వాస తీర్మానానికి వినతిపత్రం అందించారు. ఈనెల 29 న అవిశ్వాస తీర్మానానికి సంబందించి ఎంపీటీసీ లకు నోటీసులు కూడా అందించారు. ఆదివారం పరిగి మండలకేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తోపాటు నియోజకవర్గ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. మొదట్లో రెండు సంవత్సరాలకు ఎంపీపీ కవిత కు మరో మూడు సంవత్సరాలు మరో ఇద్దరికి ఎంపీపీ పదవిని కట్టపెట్టాలని మాట్లాడుకొన్నామని ఎంపీటీసీ లు వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇందుకు సంబందించి రాతపూర్వకంగా రాసుకొన్నారా అని జిల్లా అధ్యక్షులు వారిని అడుగగా మాటలవరకే మాట్లాడుకొన్నామని తెలిపినట్లు తెలిసింది. వైస్ ఎంపీపీ సైతం ఒక సంవత్సరానికి అని మాట్లాడామని కాని అతను మాటకు కట్టబడి రాజీనామా చేసి మరొకరికి అవకాశం కల్పించాలేదని ఎంపీటీసీ లు నీలాదీసినట్లు తెలిసింది. నాలుగు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీ లకు ఏమాత్రం గౌరవం ఇవ్వక అగౌరవ పరచారని ఎంపీటీసీ లు వారి ముందు వారి ఆవేదనను వ్యక్తపరచినట్లు తెలిసింది. జగన్ దృష్టికి, తీసుకెళ్లాదామని పలువురు, మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లుదామని పలువురు తెలుపగా అందుకు ఎంపీటీసీలు ససేమిరా చేపినట్లు తెలిసింది. మొదట్లో మీ దృష్టికి తీసుకువచ్చిన సమస్య ను పరిష్కరించడం శ్రద్ద చూపలేదని ఎంపీటీసీ వారితో అన్నట్లు తెలిసింది. ఇప్పుడు చేయడానికి ఎమి లేదు అవిశ్వాస తీర్మానం జరుగుతుంది కాబట్టి ఎవరు జోక్యం చేసుకోవడానికి కాదని అన్నట్లు తెలిసింది.



టపాకాయల దుకాణదారులకు సూచనలు ఇస్తున్న అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య

# టపాకాయల దుకాణాల పరిశీలన

## అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య ..

**నెల్లూరు, అక్టోబర్ 19:**
జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఆదేశాల మేరకుఅడిషనల్ ఎస్పీ అడ్మిన్ నెల్లూరు టౌన్ లోని వి ఆర్ సి, గ్రౌండ్, వై ఎం సి గ్రౌండ్, నవాబ్ పేట పరిధిలోని మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేస్తున్న టపాకాయల దుకాణాలను ఏర్పాట్లు,నియమ నిబంధనలను పాటిస్తున్నారా లేదా పరిశీలించి, అధికారులకు,నిర్వాహకులకు మరియుదుకాణదారులకు తగిన సూచనలు చేశారు.

# ప్రిన్సిపాల్ సేవలు మరువరానివి

**గుడిబండ, అక్టోబర్ 19:**
స్థానిక ఎం జె పి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ సేవలు ఎప్పటికి మరువరానివని తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ఒక్కలిగి కుంచిటిగా చైర్మన్ లక్ష్మి నారాయణ లు పేర్కొన్నారు. స్థానిక టీ టీ డి కళ్యాణ్ మండపంలో ఆదివారం ప్రిన్సిపాల్ ప్రసాద్ కు రిటైర్డ్ మహెూత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుడిబండ ఎం జె పి గురుకుల కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ప్రిన్సిపాల్ పాత్ర చాలా కీలకం అన్నారు. ప్రిన్సిపాల్ కృషితో సిబ్బంది సైతం బాగా తమ విధులు నిర్వహించడం ద్వారా కళాశాలకు మంచి పేరు రావడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతం అయినా గుడిబండ గురుకుల కళాశాల బై పి సి విద్యారిని స్టేట్ లోనే మొదటి ర్యాంక్ సాదించి ఉత్తిర్ణత చెందడంతో ప్రభుత్వం ప్రిన్సిపాల్ సేవలను గుర్తించి అభినందిచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దంపతులకు పూలమాలతో సత్కారించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుంటప్ప, తెదేపా మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప, కళాశాల చైర్మన్ కృషమూర్తి, జిల్లా వీరాశైవ లింగాయిత సాధికార అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, కళాశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌ను సన్మానించిన దృశ్యం

# డాక్టర్ రవీందర్ రెడ్డికి నివాళి

**కదిరి , అక్టోబర్ 19 :**
కదిరి గవర్నమెంట్ హాస్పిటల్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్ రవీంద్ర రెడ్డికి కదిరి ఐఎంఏ డాక్టర్లు ఘన నివాళులు అర్పించారు డాక్టర్ రవీందర్ రెడ్డి ఈనెల 12వ తేదీ మరణించారు. కదిరి ఐఎంఏ బ్రాంచ్ తరపున సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది.. సంతాపసభలో డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ రవీందర్ రెడ్డి డాక్టర్ గా అందించిన సేవలు, రాజకీయ ప్రస్థానం , భార్య ప్రమీల డాక్టర్ ప్రమీలతో కదిరికి అందించిన వైద్య సేవలు ఎంతో విలువైనవన్నారు. వారి ప్రస్థానాన్ని వారి కూతురైన డాక్టర్ స్మిత ముందుకు తీసుకెళ్లడం ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణయ్య, డాక్టర్ శంకరయ్య, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ నాగేంద్ర కుమార్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ పద్మావతి బాయ్, కదిరి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆజాద్, సెక్రటరీ డాక్టర్ జానకి రామ్, ట్రెజరర్ డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ మదన్ కుమార్, డాక్టర్ శిరీష, డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

## మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం.. ,సీనియర్ నాయకులు మాలకొండ రాయుడు.. మాజీ మండల కన్వీనర్ బాలగురువారెడ్డి ..

**ఉదయగిరి, అక్టోబర్ 19 :**
నియోజకవర్గ ప్రజలందరికీ టిడిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

## యువ నాయకులు మారినేని రామకృష్ణ..

**వరికుంటపాడు అక్టోబర్ 19:**
నియోజకవర్గ ప్రజలందరికీ యువ నాయకులు మారినేని రామకృష్ణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళిని అభివర్ణించారు. దీపావళి కి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేరొన్నారు. దీపావళి పండుగ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటాసంతోషాన్ని నింపాలని కోరారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని గమనిస్తూ జాగ్రత్తగా టపాసులు కాల్చే విధంగా చూడాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని యువ నాయకులు మారినేని రామకృష్ణ ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి...అని ఆ సర్వేశ్వరుడి కృపా కటాక్షాలతో పరిశ్రమలు, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే పరిటాల సునీత..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 19:**
వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్దిదారులకు గాను 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే మనం మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు.

# పోలీసు అమర వీరుల వారోత్సవాలు విజయవంతం చేయండి

## జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

**పుట్టపర్తి, అక్టోబర్ 19:**
పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈనెల 21 నుండీ 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఈనెల 21 నుండి పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అమరులైన పోలీసులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేలా జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఈనెల 21 వ తేదీ నుండీ 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్ధేశ్యం. 21న అమరవీరుల సంస్మరణ దినం, స్మృతి పరేడ్, పోలీసు అమరులకు నివాళు లు, శ్రద్ధాంజలి ఘటిస్తారు. స్థానిక పోలీసు అమర వీరుల స్థూప వద్ద జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నారు. 22 నుండి 30 వరకు పోలీసు అమరుల గ్రామాల సందర్శన, అమరుల సేవలను వివరిస్తారు. 22 నుండి 30 వ తేదీ వరకు పోలీసు పోలీసు అమరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించనున్నారు. వారు చదివిన పాఠశాలలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టుకునేలా సూచిండం, ఆ గ్రామంలో ఏదైనా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలిస్తారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ..



**బద్వేల్, అక్టోబర్ 19:**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే దీపావళి అని, చీకట్లను పారద్రోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు మరియు బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు , బంధు మిత్రులకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. సరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణాసంచాల జిలుగులతో కుటుంబాలు సంతోషాలతో వెల్లివిరియాలని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఆకాంక్షించారు. కోటి కాంతుల చిరునవ్వులతో జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని, సురక్షితంగా బాణసంచాను కాల్చి, పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ప్రజలంతా దీవెనలు ఇవ్వాలని, ఆశీర్వాదాలు పలకాలని కోరారు.

# అట్లూరు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## సీనియర్ నాయకులు బోవిల్ల నందగోపాల్ రెడ్డి.. మాజీ మండల అధ్యక్షులు బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి..



**అట్లూరు, అక్టోబర్ 19:**
అట్లూరు మండల ప్రజలు సంతోషంతో ఆనందంగా దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల.నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారాదీపావళి శుభాకాంక్షలను తెలిపారు. దీపావళి అంటేనే ఆనందాల వెలుగులని, అందరూ జరుపుకునే ముఖ్య పండుగలలో దీపావళి ఒకటని, దీనిని నగర ప్రజలు ఎంతో సంతోషంగా కుటుంబమంతా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. దీపావళి సందర్భంగా మండల ప్రజలు దీపావళిని కాలుష్య రహిత దీపావళిగా, హరిత దీపావళిని స్వచ్ఛ దీపావళిగా శుభ దీపావళిగా జరుపుకోవాలని తెలిపారు. చంటి పిల్లలు, గుండె వ్యాధులు కల వారికి, వృద్ధులకు ఎటువంటి హాని కలకకుండా, భయభ్రాంతులకు గురి చేయకుండా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని కోరుతూ మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు పేరుపేరునాదీపావళి శుభాకాంక్షలను నందగోపాల్ రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి తెలిపారు.



# దీపాల వెలుగులో కాలుష్య రహితంగా దీపావళి జరుపుకుందాం

## అట్లూరు ఎస్సై రామకృష్ణయ్య..



**అట్లూరు, అక్టోబర్ 19:**
దీపాల వెలుగులో దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకుందామని అట్లూరు ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ బంధువులు, స్నేహి తులతో కలిసి స్వీట్లు బహుమతులను పంచుకోవడంతో పాటు సరికొత్త ప్రమీదల మధ్య వెలుగుల పండుగను ఆనందంగా చేసుకుందామన్నారు. తక్కువ పొగ, శబ్ద కాలుష్యం తక్కువగా ఉన్న బాణ సంచాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల వద్ద ఉండి జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. పిల్లలు కాటన్ దుస్తులు, కంటి అద్దాలు ధరించి ఎన్ 95 మాస్కులు వేసుకోవాలన్నారు. బాణ సంచా కాల్చే సమయంలో బకెట్లలోనీరు దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ స్తంభాల వద్ద బాణ సంచా కాల్చవద్దని సూచించారు. ఆస్తమా రోగులు టపాసులు కాల్చే ప్రదేశానికి వెళ్లరాదన్నారు. పెద్దశబ్దాలు కలిగించే బాణసంచా వలన బాలింతలు, గర్భిణీలు, నవజాత శిశువులు, వృద్ధులు, గుండెజబ్బు ఉన్నవారు ఇబ్బందులు పడే అవకాశముంనది దీనిని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బాణసంచా కాల్చిన తరువాత పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. అదే విధంగా చేతులను కూడా సబ్బుతో శుభ్రంచేసుకోవాలని విద్యార్థులకు ఎస్సై రామకృష్ణయ్య సూచించారు.

# చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి

## మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి..

**అట్లూరు, అక్టోబర్ 19:**
అట్లూరు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు,కార్యకర్తలకు, అభిమానులకు,శ్రేయోభిలాషులకు తెలుగుదేశం పార్టీ అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి కి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేరొన్నారు. దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అరవ శ్రీనివాసులు రెడ్డి ఆకాంక్షించారు.



# బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి ..

**బద్వేల్ , అక్టోబర్ 19:**
చీకటిని చీల్చి, వెలుగులు అందించే పండుగ దీపావళి, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు దీపావళిఅని, టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పర్యావరణం, సంప్రదాయం కలగలిపి, దీపావళి పండుగ జరుపుకోవాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా బాణాసంచా కలుస్తూ, ఆనందంగా దీపావళి పండుగ జరుపుకుంటారని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరి ఇల్లు సుఖ సంతోషాలతో నిండాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలియజేశారు.



# శ్రీ శ్రీ శ్రీ హజ్రత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలకు చమర్తికి ఆహ్వానం

**నందలూరు, అక్టోబర్ 19:**
మండలంలోని నందలూరు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ హజ్రత్ మగ్దూమ్ బాబా దర్గాలో ఈనెల 30,31 వ తేదీలలో ఘనంగా నిర్వహించనున్న ఉరుసు ఉత్సవాలకు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ను దర్గా ఆస్థాన గురువులు హైదర్ సాహెబ్, మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్,దర్గా కమిటీ సభ్యులు, టిడిపి మండల నాయకులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు దర్గాకు సంబంధించిన ధార్మిక కార్యక్రమాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు గంటా గోపి,పి. ప్రవీణ్, మహబూబ్ బాషా, ఆజం, తదితరులు పాల్గొన్నారు.



నందలూరు ఉరుసు ఉత్సవాలకు చమర్తి జగన్మోహన్ రాజును ఆహ్వానిస్తున్న దృశ్యం

# సొంత నిధులతో బస్ షెల్టర్ నిర్మాణం

## దువ్వూరు మండల ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా .. ఎమ్మెల్యే పుట్టాకు అభినందనలు వెల్లువ ..

**దువ్వూరు, అక్టోబర్ 19:**
దువ్వూరు మండల ప్రజల దశాబ్దాల కలను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నెరవేర్చారు. దువ్వూరు మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు కొన్ని దశాబ్దాలుగా రోడ్లపై బస్సుల కోసం వేచి చూస్తు ఎండకు, వానకు ఇబ్బందులు పడేవారు. దువ్వూరు బస్టాండ్ సమస్య పై పత్రికల్లో కథనాలు రావడంతో పాటు, టీడీపీ దువ్వూరు పట్టన అధ్యక్షుడు పాపినేని రాంబాబు, మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి లు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు, ఈ క్రమంలో మోదటి సారి మైదుకూరు నియోజకవర్గం ఎంఎల్ఏ గా గెలిచాక పుట్టా సుధాకర్ యాదవ్ తన స్వంత నిధులతో, దువ్వూరు పట్టన అధ్యక్షుడు పాపినేని రాంబాబు



పుట్టా సుధాకర్ యాదవ్‌ను సన్మానిస్తున్న దువ్వూరు గ్రామ ప్రజలు. టిడిపి నాయకులు



దువ్వూరులో బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

పర్యవేక్షణ లో దువ్వూరు సెంటర్ లో బస్ షెల్టర్ నిర్మించారు, ఆదివారం పుట్టా సుధాకర్ యాదవ్ ఈ బస్ షెల్టర్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ బస్టాప్ ల కంటే మెరుగ్గా ఈ బస్ షెల్టర్ నిర్మించారని కూర్చిలు, ఫ్యాన్ లు ఏర్పాటు చేసి, మొబైల్ చార్జింగ్ పాయింట్ లు, తాగునీరు, ఏర్పాటు చేయడంతో పాటు ప్రయాణికుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారని, బస్ షెల్టర్ పక్కన మొక్కలను నాటి అద్భుతంగా బస్ షెల్టర్ నిర్మాణంలో కృషి చేసిన పట్టన అధ్యక్షుడు పాపినేని రాంబాబు ను మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి కి అభినందనలు తెలిపారు, బస్ షెల్టర్ ప్రారంభం పై దువ్వూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, బస్ షెల్టర్ నిర్మాణం తో పాటు దువ్వూరు మండల కేంద్రంలోకి హైదరాబాద్ వైపు తిరుపతి వైపు వెళ్లు ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ బస్ లకు దువ్వూరులో స్టాప్ ఏర్పాటు చేసి ఊరులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దువ్వూరు మండల ప్రజలు కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెదేపా అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి దువ్వూరు పట్టన అధ్యక్షుడు పాపినేని రాంబాబు, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# డ్రోన్‌తో గాలింపు చర్యలు ముమ్మరం

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు .. బహింగంగా మద్యం సేవిస్తున్న 19 మంది అరెస్ట్.. రూరల్ సీఐ నాగభూషణం..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 20**
ప్రొద్దుటూరు ప్రాంతంలో మద్యం సేవించే వారిపై పోలీసులు డ్రోన్ తో గాలింపు చేపట్టారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న 19 మందిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ నాగభూషణం తెలిపారు. ఆదివారం జిల్లాఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు డీఎస్పీ పూతి భావన నేతృత్వంలో ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలపై ప్రత్యేక ఆపరేషన్



మందుబాబుల కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు



మందుబాబులను పట్టుకున్న పోలీసులు

నిర్వహించామన్నారు. డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా ప్రొద్దుటూరు టౌన్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ముఖ్యంగా రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో, దొరసాని పల్లె,రెండు కొళాయిలు, ఖాళీ రియల్ వెంచర్ల లో క్షుణ్ణంగా గాలించి ,బహిరంగంగా మద్యం సేవిస్తున్న సమూహాలను గుర్తించి, అ ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్న 19 మంది మందుబాబులను అరెస్ట్ చేయడమైందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే అనుచిత చర్య అని, మద్యం సేవించిన వ్యక్తులు త్రాగిన మైకంలో గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజా శాంతి భద్రత పరిరక్షణ దృష్ట్యా, ఇకపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భావన హెచ్చరించారు.ఈ డ్రోన్ ఆపరేషన్ లో ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై లు అరుణ్ రెడ్డి,కె.సి.రాజు సిబ్బంది పాల్గొన్నారు

# దీపావళి దుకాణాలకు జీఎస్టీ దెబ్బ!

## రూ.50వేలు కడితేనే దుకాణానికి పర్మిట్.. జీఎస్టీపై ప్రభుత్వాలు ప్రచారం.. చిన్న వ్యాపారాలపై బాదుడే బాదుడు..

**బద్వేల్, అక్టోబర్ 19:**
దేశంలోజీఎస్టీ 2.0 పేరిట భాగా ప్రచారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తూనే ఉన్నాయి. ధరలన్నీ చౌక ధరకే దొరుకుతాయని వస్తువులు కొనుగోలు చేయవచ్చునని ప్రచారాలు చేస్తూ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రదర్శనలు కూడా చేస్తున్న నేపథ్యంలో సామాన్య నిరుద్యోగ వ్యాపారులు చేసుకుంటున్న వ్యాపారాలపై జీఎస్టీ బాదుడు నెత్తిమీద పిడుగులా మారింది.

దీపావళి సరుకులపై ఓపక్క జీఎస్టీ ధరలు అమలు చేస్తుండగా, మరోపక్క దీపావళి దుకాణాలు ఏర్పాటుకు జీఎస్టీ కట్టాల్సిందేనని అధికారులు మెడపై కత్తిపెట్టి వసూలు చేస్తున్నారని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. అధికారికంగా షాపునకు 10 వేలు ముందు జీఎస్టీ కడితేనే, ఫైర్, పోలీస్, జీవీఎంసీకి కట్టాల్సిన మరో చలానాలు కట్టించుకొని పర్మిషన్ ఇస్తామం టున్నారని వ్యాపారులు తెలిపారు. ఇలా దీపావళి దుకాణదారుల దగ్గరే కాకుండా అనేక వ్యాపారస్తులు ఈ రకంగానే ఆందోళన చెందు తున్నారు. కొనుగోలుదారులకు, వినియోగ దారులకు ఇంకా జీఎస్టీ మోత భారీగానే ఉందని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా వ్యాపార సంస్థలు జీఎస్టీ పేరిట వినియోగదారులపై భారం మోపుతున్నారని వీటిని నియంత్రించాల్సిన అధికారులే జీఎస్టీ చెల్లించాలని డిమాండ్ చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ధరలన్నీ దీపావళి సామాగ్రి




కొనుగోలుదారుల పైనే వ్యాపారులు వేస్తారని, తద్వారా దీపావళి సామాగ్రి ధరలు ఆకా శాన్ని అంటుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మొదలైన వసూళ్ల పర్వం..**
దీపావళి దుకాణాల దందా ప్రారంభమైంది. ఆయా శాఖల ప్రభుత్వ అధికారులురంగ ప్రవేశంతో దుకాణదారులకు అనుమతులు మంజూర య్యాయి. దీంతో రెవెన్యూ, పోలీస్ , ఫైర్, విద్యుత్ శాఖ, జిఎస్టి అధికారులుషాపునకి ఒక్కో శాఖ అధికారికి 10వేల రూపాయలు చొప్పున కనీసం ఒక్కో షాపుకు 50 వేల రూపాయలు వంతున వసూళ్లకు నడుం బిగించారని ప్రచారం విస్తృతంగా సాగుతుంది. అధికారులకు, ముడుపులు ఇవ్వాలని భారీగానే వసూళ్లకు తెర లేపారని తెలుస్తోంది.

# బిసి సమాఖ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవంతం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19:**
స్థానిక కొర్రపాడు రోడ్డులోని బిసి సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీశ్రీ హొలిస్టిక్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైందని టీడీపీ పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, జనరల్ మెడిసిన్, కార్డియాలజీ వంటి వైద్య పరీక్షలు, 2డి ఎకో పరీక్షలు నిర్వహించగా దాదాపు 147 మంది ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి సమాఖ్య వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ప్రస్తుతం శ్రీ శ్రీ హొలిస్టిక్ హాస్పిటల్ తో కలిసి వైద్య శిబిరం నిర్వహించడం పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా వారు ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.




హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న టిడిపి బిసి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్

# దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాల వెలుగులు నింపాలి

### రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు .. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ..



**ఆత్మకూరు, అక్టోబర్ 19:**
రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు.
దీపావళి పండుగ సందర్భంగా మంత్రి ఆనం ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి ఆనం అన్నారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలని మంత్రి సూచించారు. పెద్దపెద్ద శబ్దాలు చేసే బాణాసంచా కాకుండా వెలుగుపువ్వుల పర్యావరణహిత దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆనం. పిలుపునిచ్చారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..



**నెల్లూరు, అక్టోబర్ 19:**
చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పర్వదినమైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ పండుగ మన జీవితాల్లో విజయానికి, ఉల్లాసానికి, ఉత్తేజానికి ప్రతీక. చీకటి మీద వెలుగు చెలరేగే సంకేతంగా, అనేక కొత్త ఆశలతో, ఆయురారోగ్యంతో, ఆనందంతో, ప్రతి ఇంటిలో ఎల్లప్పుడూ సిరిసంపదలు నెలకొనాలని అన్నారు. అష్ట లక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై, అందరికి విజయాన్ని, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, సంతోషాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ వేడుక నేపథ్యంలో పర్యావరణహితంగా, అప్రమత్తతతో సురక్షితంగా టపాసులు కాల్చడం మన బాధ్యత అని, చిన్నారులు, వృద్ధులు, మహిళలు%ొ% అందరూ ఆనందంగా, కలిసికట్టుగా దీపావళి జరుపుకోవాలని కోరారు.

# ఈ దీపావళి విజయానికి ప్రతీక

### కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లు.. ప్రజల కష్టాలను తరిమేయాలి.. నియోజకవర్గం పజలకు దీపావళి శుభాకాంక్షలు.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..



**ఉదయగిరి(వింజమూరు), అక్టోబర్ 19:**
జిల్లా,రాష్ట్ర ప్రజలందరికీ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధ్కెర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

# జాగ్రత్తలు పాటించి పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలి

### నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి..



**ఉదయగిరి(వింజమూరు) అక్టోబర్ 19:**
రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని వింజమూరు టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా నరసారెడ్డి ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం,ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి మరువలేనిదని మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి అన్నారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు.

# ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి...



**ఆత్మకూరు, అక్టోబర్ 19:**
నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకునే దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆకాంక్షించారు. నరకాసురుని పీడను శక్తి స్వరూపిణి అయిన సత్యభామ వధించి లోకానికి ఆనందంగా కలిగిచేసిన సందర్భంగా, నరకాసురుని పీడ వదలడంతో పాటు స్త్రీ శక్తికి ప్రతీకగా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి దీపకాంతులు వెదజల్లుతూ దీపావళి పండుగ జరుపుకోవాలని, పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాదరహిత, ఆరోగ్యవంతమైన దీపావళిని జరుపుకోవాలని కోరారు.

# కోవూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి..



**నెల్లూరు, అక్టోబర్ 19:**
కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళిని అభివర్ణించారు. దీపావళి కి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేరొన్నారు. దీపావళి పండుగ కోవూరు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటాసంతోషాన్ని నింపాలని కోరారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా కాల్చే సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి...అని ఆ సర్వేశ్వరుడి కృపా కటాక్షాలతో పరిశ్రమలు,పాడి పంటలతో కోవూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు.

### భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యం..

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు.. సముద్రంలో ఉన్న మత్స్యకారులు 21 లోగా తీరానికి చేరుకోవాలి.. కలెక్టర్ హిమాన్షు శుక్లా..



**నెల్లూరు, అక్టోబర్ 19:**
ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళాఖాతం,పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో బుధవారం నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదన్నారు. అక్టోబర్ 21వ తేదీ మధ్యాహ్నం నుండి దక్షిణ మరియు మధ్య బంగాళాఖాతంలోకి సముద్రయాత్రలు చేయరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ అయినట్లు కలెక్టర్ తెలిపారు.
మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచన మేరకు అక్టోబరు 22 మరియు 23 అక్టోబర్ తేదీల్లో సముద్రయాత్రలు చేయరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 45%-%65 కిమీ వరకు ఉండవచ్చన్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జిల్లా అధికారుల సూచనలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

# మాలేపాటి అకాల మరణం పార్టీకి తీరని లోటు

### మాలేపాటి భానుచందర్‌కు ఘన నివాళి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి, అక్టోబర్ 19:**
దగదర్తి మండలానికి చెందిన ప్రముఖ తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు మాలేపాటి భానుచందర్ (మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు కుమారుడు, అలాగే ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు అన్న కుమారుడు) ఆదివారం నాడు తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన అకాల మరణం స్థానిక ప్రజలతో పాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ వార్త తెలిసిన వెంటనే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వ్యక్తిగతంగా దగదర్తికి చేరుకుని,



మాలేపాటి భానుచందర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



మాలేపాటి భానుచందర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

భానుచందర్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పిస్తూ, భానుచందర్ వంటి యువ నాయకుడు పార్టీకి, ప్రాంతానికి, సమాజానికి గొప్ప ఆస్తి. ఆయన అకాల మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, కలిగిరి మండల మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు బొల్లినేని రామారావు, మాజీ ఉదయగిరి మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, సీనియర్ నాయకులు ఘంటా నరసింహులు, తిరుపతి నాయుడు, జలదంకి మండల తెలుగు యువత నాయకులు మునగాల తిరుమల రెడ్డి, జలదంకి సొసైటీ చైర్మన్ అప్పలనాయుడు, డైరెక్టర్ మధుసూదన్, మల్లినేని శ్రీనివాసులు నాయుడు, గంట అశోక్, నల్లిపోగు నరసింహులు,చెరుకూరి శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఎస్‌టియు ఆధ్వర్యంలో సంస్మరణ సభ

**నెల్లూరు, అక్టోబర్ 19:**
కారు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయుడు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు యాదన బోయిన అశోక్ బాబు సంస్మరణ సభ కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ,నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అశోక్ బాబు గొప్పతనాన్ని మంచితనాన్ని ఆయన ఉపాధ్యాయ ఉద్యమంలో చేసిన కృషిని ఉపాధ్యాయులుకు అందించిన చేయూతను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అశోక్ బాబు కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు నగదును చెక్కు రూపంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టి యు అధ్యక్షులు మరియు ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి , మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి , ఎస్ టి యు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు ,నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ ఎన్ సాయి, ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఎస్ టి యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సిరిమామిళ్ల ఆదినారాయణ, ఎస్ టి యు నెల్లూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ పథకమూరి కృష్ణయ్య ,మేకల మోహన్ రావు, చాతల వెంకటేశ్వర్లు,మిగిలి కొండయ్య , ఏపీటీఎఫ్ , యుటిఎఫ్, బి టి ఏ, యాదవ్ ఉద్యోగుల సంఘం తదితర సోదర సంఘాల నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబానికి రావలసిన సర్వీస్ బెనిఫిట్స్ ను తెప్పించుటకు సహకారం అందిస్తామని సంఘ నాయకులు భరోసా కల్పించారు.




సంస్మరణ సభ నిర్వహించిన దృశ్యం

# పొట్టెమ్మ తల్లిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 19:**
కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంలో అక్టోబర్ 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే ముందర పొట్టెమ్మ తల్లి దేవతా సహిత గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ముందర పొట్టెమ్మ ను, గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కావలి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారి ఎమ్మెల్యే కోరారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు భారీగా పాల్గొన్నారు.



పొట్టెమ్మ తల్లి దేవతా సహిత గంగమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

# రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు



రెడ్ సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు, టపాసులు పంచిపెడుతున్న మనపాటి రవీంద్రబాబు

**గూడూరు, అక్టోబర్ 19:**
రీహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసబుల్డ్(రెడ్) సంస్థ ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా 40 మంది పేద దివ్యాంగులకు కొత్త బట్టలు, స్వీట్స్, టపాసులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ గౌరవ అధ్యక్షుడు మనపాటి రవీంద్ర బాబు విచేసి దివ్యాంగులకు కానుకలు అందజేశారు. స్వీట్స్ దాతలు నితీష్ మరియు సతీష్ ల దాతృత్వం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జానా సుధీర్, ప్రోహిద్ రాజేష్ ,రామలింగం,శ్రీధర్,శ్రీనివాస ఆచారి, పల్లం వెంకటేశ్వర్లు,జమీర్ పాల్గొనారు



కోదండరామపురం దేవాంగుల వీధిలో కొలువైన పోలేరమ్మ అమ్మవారు

# పోలేరమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం

**నెల్లూరు, అక్టోబర్ 19:**
మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం గణపతి పూజ స్వస్తి పుణ్యావాచనం నవగ్రహ మండపారాధన నవావరణ పూజ దుర్గా హోమం పంచామృతాలతో సుగంధవ్యాలతో పోలేరమ్మ అమ్మవారికి అభిషేకం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పొట్టి నాగేంద్ర అనురాధలు ఉభయ దాతలుగా వ్యవహ రించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకు మార్చనలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి సహకరించారు. మహిళల కోలాటం కందల సుస్మిత నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.



గాంధీ విగ్రహం వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు

**నెల్లూరు, అక్టోబర్ 19:**
ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తొలుత కొత్తూరు హై స్కూల్ టీచర్ పివి శేషయ్య మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమం కమిటీ సభ్యులు గంపల.మంజుల ఆశ్రమ స్థలత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమం కమిటీ సభ్యులు గంపల మంజుల యువతకు మహాత్మా గాంధీ యొక్క ఆశయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లిపాడు గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు


### కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 19 :**
జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు,కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

### దీపావళి శుభాకాంక్షలు

**జెసి మొగిలి వెంకటేశ్వర్లు..**

జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలు, వెలుగుదివ్వెల కాంతులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జేసీ ఆకాంక్షించారు.



# దేవర -2 మార్పులు చేర్పులు

ఎన్టీఆర్‌హీరోగా నటించిన 'దేవర' సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ కలెక్షన్ల పరంగా బాగానే వసూలు చేసింది. ఓటీటీలోనూ చక్కని స్పందనే దక్కించుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఇటీవల దేవర రెండో పార్ట్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా ఇచ్చారు మేకర్స్. డిసెంబర్‌లో ఈ సినిమా సెట్స్‌కు వెళ్లబోతోంది. అయితే ఇప్పుడు ఈ చిత్రంపై ఓ వార్త వైరల్ అవుతోంది.పలు కారణాల చేత 'దేవర-2' కథలో చాలా మార్పులు చేశారట. ముఖ్యంగా ఉత్తరాధి ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడానికి కావలసిన ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకున్నారని సమాచారం అందింది. ఇందులో మరో కీలక పాత్ర కోసం బాలీవుడ్ నటుడు ఈ సినిమాలో నటిస్తాడని తెలిసింది. అలాగే మరో హీరోయిన్ కూడా అలరించనుందని తెలిసింది. ఫస్ట్ పార్ట్‌లో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించింది. సైఫ్ అలీ ఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. గత ఏడాది సెప్టెంబర్ 24న ఈ చిత్రం విడుదలైంది.



# మళ్లీ.. బాహుబలి




దశాబ్దం క్రితం దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి రూపొందించిన బాహుబలి సినిమా దేశవ్యాప్తంగా ఎంతటి సంచలన విజయాన్ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మరో పది రోజుల్లో ఆ బాహుబలి మాజిక్ మళ్లీ థియేటర్లలోకి రాబోతుందన్న విషయం తెలిసిందే.అయితే.. తాజాగా బాహుబలిని ఉద్దేశించి ఓ ట్వీటు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఎనిమిదేళ్ల క్రితం ఓ సినీ అభిమాని బాహుబలి పార్ట్ 1, 2 పార్టులను కలిపి ఎడిట్ చేసి ఒకే సినిమా రూపంలో రిలీజ్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఈ జనరేషన్‌కి మళ్లీ థియేటర్లో బాహుబలి అనుభవం వస్తుందంటూ దర్శకుడు రాజమౌళిని ట్విట్టర్‌లో అభ్యర్థించాడు.కట్ చేస్తే ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ సినిమా రెండు భాగాలు బాహుబలి: ది బిగినింగ్ మరియు బాహుబలి 2: ది కంక్లూజన్ సినిమాలను కలిపి ఒక చిత్రంగా మలిచి ఆక్టోబర్ 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

# ఏజెంట్ మిర్చిగా శ్రీలీల

'జవాన్' సినిమాతో రూ.1000 కోట్ల క్లబ్ లో చేరిన కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ.. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా '%యా% 22' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. దాదాపు రూ.700 కోట్ల బడ్జెట్ తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో ఈ భారీ మూవీని రూపొందిస్తున్నాడు. అయితే అంతకంటే ముందుగా ఇప్పుడు 'ఏజెంట్ చింగ్ అటాక్స్'తో అలరించడానికి వచ్చేశాడు. పేరు చూసి ఇదేదో స్పై యాక్షన్ మూవీ అనుకుంటే పప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇదొక యాడ్ ఫిల్మ్. తాజాగా దీని ట్రైలర్ ను రిలీజ్ చేశారు.బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్, టాలీవుడ్ సెన్సేషన్ బ్యూటీ శ్రీలీల, యానిమల్ విలన్ బాబీ డియోల్ కలిసి ఓ కమర్షియల్ యాడ్ చేస్తున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. దీనికి అట్లీ దర్శకత్వం వహించారు. లేటెస్టుగా విడుదలైన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. భారీ సినిమాకి ఏమాత్రం తీసిపోని విధంగా ఎంతో గ్రాండియర్ గా యాడ్ రూపొందించబడింది. ఇందులో ఏజెంట్ మిర్చిగా శ్రీలీల కనిపించగా.. ఏజెంట్ చింగ్‌గా రణవీర్ సింగ్, ప్రొఫెసర్ వైట్ నాయిస్ పాత్రలో బాబీ డియోల్ కనిపించారు.ప్రొఫెసర్ వైట్ శత్రువులతో కలిసి ఏదో ఎటాక్ ప్లాన్ చేయగా.. వారిని అంతం చేయడానికి సీక్రెట్ ఏజెంట్స్ మిర్చి, చింగ్ రంగంలోకి దిగినట్లుగా 'ఏజెంట్ చింగ్ అటాక్స్' ట్రైలర్ లో చూపించారు. ఇదంతా ఫుడ్ కి సంబంధించిన ప్రకటన అని అర్థమవుతోంది. దీనికి అట్లీ స్క్రిప్ట్ రాసి భారీ స్థాయిలో తెరకెక్కించాడు. దీంట్లో రణవీర్ సింగ్ కి ధీటుగా యాక్షన్ సన్నివేశాలలో అదరగొట్టింది శ్రీలీల. తన డ్యాన్స్ లతో ఇరగదీసింది. ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# డ్యూడ్ .. మంచి కలెక్షన్లు



కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తాజాగా ' డ్యూడ్ ' అనే మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాలతో తెలుగు, తమిళ భాషల్లో బ్లాక్‌బస్టర్లు అందుకున్న ప్రదీప్ 'డ్యూడ్'తో హ్యాట్రిక్ అందుకున్నాడు. తొలిరోజే ఈ చిత్రానికి హిట్ టాక్ రావడంతో పాటు పాజిటివ్ రివ్యూలు కూడా కనిపించాయి. బోల్డ్ కాన్సెప్టుతో వచ్చిన ఈ చిత్రాన్ని చూసేందుకు యూత్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలోనే 'డ్రాగన్' కంటే ఈ సినిమానే తొలి రోజు ఎక్కువ వసూళ్లు చేసిందని మేకర్స్ ప్రకటించారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఘన విజయం సాధించడంతో శనివారం డ్యూడ్ దివాళి బ్లాస్ట్ పేరుతో సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. 'డ్యూడ్' దీపావళికి బిగ్ విన్నర్‌గా నిలిచిందని, తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా 22 కోట్లు వసూలు చేసి తమ అంచనాలను నిజం చేసిందన్నారు.ఏ సినిమా అయినా తొలిరోజు భారీ కలెక్షన్లు సాధించి రెండో రోజు నుంచి కాస్త డౌన్ అవుతుంది. కానీ 'డ్యూడ్' మాత్రం దాన్ని చెరిపేసింది. ఫస్ట్ డే రూ.22 కోట్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.23 కోట్లు వసూలు చేయడం విశేషం. మొత్తంగా రెండ్రోజులకు కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.45 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. 'డ్యూడ్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోందని, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంటూ రికార్డు కలెక్షన్ల వైపునకు పయనిస్తోందని చెబుతూ మేకర్స్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'జెన్ జీ కాన్సెప్ట్‌కు ఫ్యామిలీ ఎమోషన్స్‌ను కలబోసి దర్శకుడు కీర్తిశ్వరన్ అద్భుతమైన కథ రాసుకున్నాడు. ఇందులోని ప్రతి సీన్‌ను ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ అన్ని రాష్ట్రాల్లో సినిమా సూపర్‌హిట్ టాక్‌తో దూసుకుపోతోందని నిర్మాతలు తెలిపారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.